# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంజూల దాసు

తెలంగాణ గురువారం, 24 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 362 పేజీలు 08 వెల : 6/-


## కేంద్రం మెడలు వంచుతాం

- కేంద్రం బీసీ బిల్లు ఆమోదించాలి
- ముస్లిం రిజర్వేషన్ల సాకుతో రిజర్వేషన్లకు బీజేపీ మోకాలడ్డు
- దేశానికే రోల్ మోడల్‌గా తెలంగాణ కుల గణన
- ఓబీసీ రిజర్వేషన్లకు 2029 లోక్‌సభ ఎన్నికలు లిట్మస్ టెస్ట్
- ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేయడంపై ఆలోచిస్తున్నాం
- ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలి
- కుల గణనపై కాంగ్రెస్ ఎంపీలకు నేడు ఢిల్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ : ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**న్యూఢిల్లీ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతో తెలంగాణలో స్థానిక ఎన్నికలు నిర్వహించేందుకు కృతనిశ్చయంతో ఉన్నామని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైకోర్టు సైతం 90 రోజుల్లో (సెప్టెంబరు నెలాఖరులోగా) స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని, 30 రోజుల్లో (జులై నెలాఖరులోగా) రిజర్వేషన్లు ఖరారు చేయాలని ఆదేశించిందన్నారు. బుధవారం నాడిక్కడ తన అధికారిక నివాసంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి మాట్లాడారు. బీసీలకు విద్యా, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ అసెంబ్లీలో పూర్తిస్థాయిలో చర్చించి ఆమోదించిన రెండు బిల్లులను ఆమోదించడంలో కేంద్ర ప్రభుత్వం తాత్సారం చేస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రెండు బిల్లుల ఆమోదానికి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, రాజ్యసభలో ప్రతిపక్ష నేత మల్లికార్జున్ ఖర్గేలను గురువారం ఉదయం కలిసి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ, రాజకీయ ,కుల సర్వే జరిపిన తీరు, రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిన విధానాలను వివరిస్తామని తెలిపారు. సాయంత్రం కాంగ్రెస్ లోక్‌సభ, రాజ్యసభ సభ్యులకు ఈ అంశాన్ని వివరిస్తామని సీఎం వెల్లడించారు. ఈ పార్లమెంట్ సమావేశాల్లోనే తెలంగాణ ప్రభుత్వం చేసిన రెండు బిల్లుల ఆమోదానికి పట్టుపడతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించి తెలంగాణ శాసనసభలో బీజేపీ, బీఆర్ఎస్, సీపీఐ, ఎంఐఎం మద్దతు పలికాయని ఆయన గుర్తుచేశారు. బీసీలకు రిజర్వేషన్లను అడ్డుకునేందుకు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, సంజరు ముస్లింలను సాకుగా చూపుతున్నారని సీఎం మండిపడ్డారు. ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్, ఆయన ప్రాతినిధ్యం వహిస్తున్న ఉత్తరప్రదేశ్, ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయం ఉన్న మహారాష్ట్రలోనూ ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయనీ బీజేపీ నేతలకు దమ్ముంటే ఆ రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రకటించాలని సీఎం రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. గుజరాత్‌లో ముస్లింలకు రిజర్వేషన్లు అమలవుతున్నాయని

మిగతా 8లో..



## మూడో రోజూ అట్టుడికిన పార్లమెంట్

- బీహార్ ఎస్ఐఆర్, పహల్గాంపై చర్చకు ప్రతిపక్షాల పట్టు
- ఆందోళన మధ్యే లోక్‌సభలో రెండు బిల్లులు
- 29 నుంచి ఆపరేషన్ సిందూర్‌పై చర్చ

న్యూఢిల్లీ : పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మూడోరోజూ ఉభయసభలు అట్టుడికాయి. పహల్గాం ఉగ్రదాడి, ఓటర్ల జాబితా సవరణ అంశాలు పార్లమెంట్‌ను కుదిపేస్తున్నాయి. బీహార్ ఎస్ఐఆర్, పహల్గాంపై చర్చకు డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు చేపట్టిన ఆందోళ నతో బుధవారం కూడా పార్లమెంట్ ఉభయసభలు స్తంభించాయి. ఎలాంటి చర్చ జరగకుండానే నేటికి వాయిదా పడ్డాయి. బుధవారం ఉదయం 11 గంటల కు ఉభయసభలు మొదలవగానే.. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం స్పెషల్ ఇంటెన్సివ్ రివ్యూ (ఎస్ఐఆర్) పేరుతో చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై ప్రతిపక్ష ఎంపీలు నిరసన గళం వినిపించారు. ఎన్నికలకు కేవలం రెండు నెలల ముందు ఆగమేఘాల మీద ఓటర్ల జాబితాను సవరించడం ప్రజాస్వామ్య విరుద్ధ మని మండిపడ్డారు. అంతేకాక ఎన్నికల వేళ బీజేపీ వ్యతిరేక ఓటర్లను జాబితా నుంచి తొలగించేందుకు ఎన్నికల సంఘం కేంద్రంతో కలిసి కుట్రకు తెరలేపిందని విమర్శించారు. ఎన్నికలకు ముందు ఓటర్ల జాబితాను సవరించ డం ఈ మధ్య కాలంలో పరిపాటిగా మారిందని ఆరోపించారు. ఈ విషయంపై ప్రతిపక్ష ఎంపీలు ఇచ్చిన వాయిదా తీర్మానాలపై చర్చకు సభ్యులు డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల ఆందోళనతో ఉభయ సభలు మధ్యాహ్నం 12 గంటల వరకు వాయిదా పడ్డాయి. ఆ తరువాత సభలు తిరిగి ప్రారంభమైనా లోక్‌సభలో అదే సీన్ రిపీట్ అయింది. ప్రతిపక్ష ఎంపీలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ బీహార్ ఓటర్ల జాబితా సవరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సిందూర్‌పై చర్చకు డిమాండ్ చేశారు. ఫలితంగా సభలో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. దాంతో లోక్‌సభ మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా పడింది. అంతకుముందు ప్రతిపక్షాల ఆందోళన మధ్యే కేంద్ర మంత్రి మన్సుఖ్ మాండవీయ జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు, జాతీయ క్రీడా పాలన బిల్లును ప్రవేశపెట్టారు. ఈ బిల్లులు క్రీడా రంగంలో పారదర్శకతను పెంపొందించే లక్ష్యంతో రూపొందించినట్టు తెలిపారు.



## స్థానిక సమరం ప్రీఫైనల్

- టికెట్లు ఎవరికి ఇచ్చినా గెలిపించుకోవాలి హామీలు అమలు చేయని కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి
- భారీ మెజారిటీతో బిఆర్ఎస్ గెలిస్తే అధికారులంతా సెట్‌రైట్ అవుతారు
- పాలిచ్చే బర్రెను పక్కన పెట్టి దున్నపోతును తెచ్చుకున్నట్టుంది
- కాంగ్రెస్ ప్రభుత్వంపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విమర్శలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాబోయే అ సెంబ్లీ ఎన్నికలకు స్థానిక సంస్థల ఎన్నికలు ప్రీ ఫైనల్ లాంటివని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెం ట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్‌లో టికెట్ ఎవరికి ఇచ్చినా వారిని గెలిపించుకోవాలని క్యాడర్‌కు సూచించారు. వికారాబాద్, సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు భారీ సంఖ్యలో బుధవారం బీఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్ లో జరిగిన కార్యక్రమంలో వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన కేటీఆర్, ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ చేస్తున్న మోసాలను ప్రజలకు వివరించి చెప్పాలని పిలుపునిచ్చారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో సిర్పూర్ నియోజకవర్గానికి చెం దిన కాంగ్రెస్ పార్టీ టిపిసిసి సభ్యుడు, మాజీ సింగిల్ విండో చైర్మెన్ అర్షద్ హుస్సేన్, మాజీ కౌటాల ఎంపిపి బుసార్కర్ విశ్వనాథ్,రత్నం సోమయ్య మాజీ సర్పంచ్ తాటినగర్, లు,బసార్కర్ అశోక్ మాజీ ఎంపిటిసి కౌటాల,బెజ్జూర్ మండలం నుండి బారే కుల సంఘం నాయకులు కావుడె నందయ్య,ముదిరాజ్ సంఘం నాయకులు పాకాల బిక్షం,గుమ్మల బాలయ్య,ఆదివాసీ నాయకులు ఎన్క శ్రీహరి ఇతర వందలాది మంది కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరారు. త్వరలోనే ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా సిర్పూర్ నియోజకవర్గం వస్తానని, బహిరంగ సభ నిర్వహించుకుందామని కెటిఆర్ వారితో అన్నారు. రెండు నియోజకవర్గాల నుంచి బిఆర్ఎస్‌లో చేరిన వారిని ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడుతూ పాలిచ్చే బర్రెను పక్కనపెట్టి ఎగిరితన్నే దున్నపోతును తెచ్చుకున్నట్టు అయిందని తెలంగాణ ప్రజలు బాధపడుతున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. ఆరు గ్యారంటీల పేరుతో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇవాళ తెలంగాణ ప్రజలను దారుణంగా మోసం చేసిందన్నారు.

మిగతా 8లో..

## పీఎం కుసుమ్ అమలులో ప్రభుత్వం విఫలం

**కేంద్ర బొగ్గు, గనుల మంత్రి కిషన్‌రెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



కేంద్ర ప్రభుత్వం పీఎం-కుసుమ్ పథకం కింద రైతులకు నిరంతరం తగిన ప్రోత్సాహాన్ని అందిస్తున్నప్పటికీ.. తెలంగాణలో ఈ పథకాన్ని అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. వ్యవసాయ రంగంలో సోలార్ విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు రైతులపై భారం పడకుండా ఉంటుందనే ఉద్దేశంతో కేంద్రం ఈ పథకాన్ని ప్రారంభించిందని చెప్పారు. అందులో భాగంగా రాష్ట్రంలో డి-సెంట్రలైజ్‌డ్ గ్రిడ్ అనుసంధానిత సౌర విద్యుత్ ప్లాంట్ల నిర్మాణానికి అదనంగా 450 మెగావాట్ల సామర్థ్యంతో ఆమోదించామని తెలిపారు. దాంతో పాటుగా రాష్ట్రానికి 20 వేల సోలార్ అగ్రికల్చర్ పంప్‌సెట్లను కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కేటాయించారని చెప్పారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చొరవ తీసుకుని తెలంగాణ రైతులకు పీఎం-కుసుమ్ పథకం ప్రయోజనాలను అందేలా చూడాలని కిషన్‌రెడ్డి తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేశారు.

## ఉచిత ప్రయాణంతో రూ.6వేల కోట్ల ఆదా

- మహాలక్ష్మి సంబురాల్లో డిప్యూటీ సిఎం భట్టి
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మా లక్షమని స్పష్టీకరణ
- మహిళలకు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేస్తామని ప్రకటన
- మహాలక్ష్మితో ఆర్‌టిసి లాభాలబాట పట్టిందని వ్యాఖ్య
- ఎంజిబిఎస్‌లో ఘనంగా 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాల వేడుక పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలో కాంగ్రె స్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించామని, ఈ పథకం ద్వారా రాష్ట్రంలోని మ హిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి, రూ. 6680 కోట్లు ఆదా చేసుకు న్నారని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. 200 కోట్ల మహిళల ఉచిత ప్రయాణాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం ఎంజీబీఎస్‌లో నిర్వహించిన కా ర్యక్రమంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి, రవా ణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు, భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో మంత్రుల చేతుల మీదుగా పలువురు ప్రయాణీకులు, ఆర్టీసీ సిబ్బందిని ఘ నంగా సత్కరించారు. మహాలక్ష్మి పథకంతో టిజిఎస్ ఆర్టీసీకి రీయంబర్స్‌మెంట్‌కు రూ.6, 680 కోట్లకు సం బంధించిన చెక్కును డిప్యూటీ సిఎం ఆర్టీసీ ఎండీ విసి సజ్జనార్‌కు అందజేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ ఆధ్వర్యంలో సంబరాలు చేయడం అభినందనీయమన్నారు. రాష్ట్రంలోని మహిళలు ప్లిల చదువుల

మిగతా 8లో..

TIMES OF VARTHA (24-07-2025)123_times of varha main (13-2).qxd 7/24/2025 6:26 AM Page 2



## స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి కృషి చేయండి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - గాంధారి

గాంధారి మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్స్‌లో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ,రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండలంలోని అన్ని ఎంపీటీసీ, సర్పంచ్ స్థానాల్లో గెలిచేందుకు కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గాంధారి మండల అధ్యక్షుడు మధు సూదన్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జువ్వాడి శ్రీకాంత్, జిల్లా సీనియర్ నాయకులు సి. హెచ్. సాయి బాబా, సాయిలు, హుస్సేన్, నందేవ్, రాంసింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

**కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

**ఆర్మూర్ ఆర్టీసీ బస్ స్టేషన్ లో సంబురాలు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం నిజామాబాద్ ఆర్టీసీ రీజియన్ పరిధిలోని ఆర్మూర్ ప్రయాణ ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. నిజామాబాద్ జిల్లాలో 5.54కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ.230 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో ఒక్క నిజామాబాద్ రీజియన్ పరిధిలోనే కొత్తగా 141 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. మహిళా ప్రయాణికులను,ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆర్మూర్ ఆర్డీఓ రాజాగౌడ్, ఆర్టీసీ రీజినల్ మేనేజర్ జ్యోత్స్న,ఆర్మూర్ డిపో మేనేజర్ రవి కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా,ప్రయాణికులు పాల్గొన్నారు.





## కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి




**టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేందర్, సుధాకర్ డిమాండ్**

**31న జరిగే ధర్నాను జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపు**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

కార్మికుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని టి యు సి ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎం.నరేందర్,ఎం.సుధాకర్ డిమాండ్ చేశారు.ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కోటగల్లిలోని శ్రామవిలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా టీయుసీఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు నరేందర్,సుధాకర్ మాట్లా డుతూ తెలంగాణ రాష్ట్రంలో,జిల్లాల్లో సంఘటిత,అసంఘటిత కార్మికులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారన్నారు. కార్మికులకు కనీస వేతనాలు అమలు కావడం లేదన్నారు. అతి తక్కువ వేతనాలు కూడా నెలల తరబడి జీతాలు పెండింగులో పెట్టడం కార్మికులను హింసించడమే అవుతుందన్నారు. జీతాలు, ఈ.ఎస్.ఐ, పి.ఎఫ్ తదితర చెల్లింపుల గురించి కార్మికులు అడిగితే పనిలో నుంచి తొలగిస్తామని బెదిరించడం నిత్యకృత్యమైందన్నారు. మున్సిపల్, కేజీబీవీ, మోడల్ స్కూల్ హాస్టల్స్, యూనివర్సిటీల్లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్, గ్రామపంచాయతీ, మిషన్ భగీరథ, హాస్పిటల్, ఆశ అంగన్వాడి, మధ్యాహ్న భోజనం కార్మికులు, ప్రభుత్వ సంస్థల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బందిని ప్రభుత్వం, ఏజెన్సీల కాంట్రాక్టర్లు తీవ్ర మానసిక వేదనకు గురిచేస్తున్నారన్నారు. జీతాల్లో అక్రమ కోతలు, పనిభారం పెంచారన్నారు. గ్రామ పంచాయతీ, ఆటో, హమాలీ కార్మికులకు, కేజీబీవీ నాన్ టీచింగ్ సిబ్బందికి సామాజిక భద్రతను కల్పించాలని, సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తున్నప్పటికి సుదీర్ఘ కాలంగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కార్మికుల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని ఖండిస్తున్నామన్నారు. ఇప్పటికే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా రాష్ట్ర వ్యాపితంగా కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ధర్నాలు, ర్యాలీలు, ఆందోళనలను నిర్వహించిందన్నారు. ఈ నెల 31న రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు ధర్నాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగానే ఈ నెల 31న నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయాలని జిల్లాలోని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం. వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు డి. రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శి బి. మల్లేష్, జిల్లా కోశాధికారి పి. సాయరెడ్డి, జిల్లా నాయకులు మురళి, లింగం, రవి కుమార్, రెహనా, గంగన్న తదితరులు పాల్గొన్నారు.

## న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో బాలగంగాధర్ తిలక్ జయతి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బాలగంగాధర్ తిలక్ జయంతి సందర్భంగా న్యాయవాద పరిషత్ ఆధ్వర్యంలో నగరంలోని తిలక్ గార్డెన్ లో గల బాల గంగాధర్ తిలక్ విగ్రహానికి న్యాయవాదులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా న్యాయవాద జిల్లా అధ్యక్షుడు జగన్ మోహన్ గౌడ్ మాట్లాడుతూ బాలగంగాధర్ తిలక్ స్వయం పాలన కోసం భారత స్వతంత్ర ఉద్యమంలో దేశభక్తి జాతీయ భావాన్ని పెంపొందించడం కోసం కృషి చేశారని, స్వరాజ్యం నా జన్మ హక్కు అనే నినాదంతో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా తన పత్రికల ద్వారా స్వతంత్ర ఉద్యమాన్ని నిర్వహించారని, ముఖ్యంగా సమాజంలో స్వదేశీ ఉద్యమాన్ని జాతీయ సమైక్యత కోసం అందరిని ఏకతాటి తీయడం, సామూహిక గణేష్ ఉత్సవాలను కూడా నిర్వహించి జాతీయ భావాన్ని, ఐకమత్యాన్ని నెలకొల్పేందుకు తీవ్రంగా కృషి చేశారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిషత్ న్యాయవాదులు రాజ్కుమార్ సుబేదార్, నారాయణ దాస్, వసంతరావు, కోటేశ్వరరావు, కేశవరావు, భానుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## లింగంపేట మండలంలో 25న రేషన్ కార్డుల పంపిణీ

**మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్**

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి/లింగంపేట్



లింగంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశాల మేరకు, జూలై 25వ తేదీ శుక్రవారం అన్ని గ్రామ పంచాయతీలలో రేషన్ కార్డుల పంపిణీ కార్య క్రమం జరుగుతుందని ప్రకటించారు. మన నియో జకవర్గంలో దాదాపు 1400 ఇందిరమ్మ ఇళ్లు మంజూ రయ్యాయని దశరత్ నాయక్ తెలిపారు. లబ్ధిదారులకు ఈ ప్రయోజనాలు అందేలా చూడటంపై ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టి సారించారని ఆయన ఆయన చెప్పారు. ఈ పంపిణీ కార్యక్రమంలో నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని సందర్శించిన

**-జిల్లా సహకార అధికారి రామ్మోహన్**



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాన్ని తనిఖీ చేశారు. రైతులకు కావాల్సిన అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా సహకార అధికారి రామ్మోహన్ సూచించారు. బుధవారం పెద్ద మల్లారెడ్డి సొసైటీ లో ఉన్న ఎరువుల రిజిస్టర్లనుఆయన పరిశీలించారు. ప్రస్తుతం సొసైటీలో అందుబాటులో ఉన్న ఎరువులవివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట మానిటరింగ్ అధికారి సురేష్, సీఈఓ మోహన్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

## వినూత్న విధానంతో ముందుకొచ్చిన ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి

గాంధారి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను తక్షణమే గుర్తించి పరిష్కరించేందుకు స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టారు. ప్రజల ఫిర్యాదులు తక్షణమే తన దృష్టికి వచ్చేందుకు ఆయన ఓ డిజిటల్ పోర్టల్‌ను ప్రారంభించారు. ఈ కొత్త విధానంలో భాగంగా, క్యూఆర్ కోడ్‌తో కూడిన పోస్టర్లను మండల కార్యాలయాల వద్ద, ప్రజల గుంపులు ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో అతికించారు. ఈ కోడ్‌ను స్కాన్ చేస్తే, ఓ ప్రత్యేక గూగుల్ ఫారమ్ తెరుచుకుంటుంది. అందులో ప్రజలు తమ పేర్లు, ఫిర్యాదు వివరాలు, అవసరమైన పత్రాలు అప్‌లోడ్ చేయవచ్చు. ఈ డిజిటల్ వ్యవస్థ ద్వారా ప్రజలు నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తమ సమస్యలను తీసుకురావచ్చు. దీనివల్ల అధికారి వద్ద తిరుగుబాటు లేకుండా, సమస్య పరిష్కార ప్రక్రియ వేగవంతం అవుతుందని స్థానికులు అంటున్నారు. “ప్రతి ఒక్కరి గొంతు వినిపించాలి. అందరికీ న్యాయం జరగాలి అనే లక్ష్యంతోనే ఈ కొత్త విధానాన్ని ప్రారంభించాం,” అని ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు చెప్పారు. ప్రజలకు మరింత చేరువగా ఉండే ప్రయత్నంలో భాగంగా తీసుకున్న ఈ నిర్ణయం అనేక మున్సిపల్, గ్రామీణ ప్రాంతాల్లో ప్రశంసలు అందుకుంటోంది.




## “స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేయాలి”

**అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలి**

**లింగ నిర్ధారణ చేస్తే, పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలి**

**స్కానింగ్ సెంటర్ లో నిర్ణీత రుసుమును మాత్రమే వసూలు చేయాలి**

**చార్జెస్ గురించి తెలియజేసేలా పట్టికను ప్రతి సెంటర్లో విధిగా ప్రదర్శించాలి**

**చట్టాన్ని ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు**

**జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశంలో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త -నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

జిల్లాలోని ఆయా ప్రాంతాలలో కొనసాగుతున్న స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీలు చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి వైద్యారోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. నిబంధనలు అతిక్రమిస్తూ చట్టాన్ని ఉల్లంఘించే సెంటర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం మినీ కాన్ఫరెన్స్ హాల్ లో బుధవారం కలెక్టర్ అధ్యక్షతన గర్భస్థ పూర్వ, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం (పీసీ పి ఎన్ డి టీ యాక్ట్ 1994 అండ్ రూల్స్ 1996)పై జిల్లా స్థాయి అడ్వైజరీ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.., జిల్లాలో స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ అన్ని ప్రమాణాలు పాటిస్తూ అర్హతలు ఉన్న స్కానింగ్ కేంద్రాలకు మాత్రమే రిజిస్ట్రేషన్, రెన్యూవల్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఏ స్కానింగ్ కేంద్రంలో అయినా గర్భిణీ స్త్రీలకు స్కానింగ్ చేసిన తర్వాత పుట్టబోయే శిశువు ఆడ లేదా మగా అని లింగ నిర్ధారణ చేస్తే, పీసీపీఎన్డీటీ చట్టం ప్రకారం వారిపై చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాంటి సెంటర్ల అనుమతులు రద్దు చేయాలని, అవసరమైతే సీజ్ చేయాలని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యలను ప్రోత్సహించిన వారికి, అందుకు సహకరించిన వారికి కూడా చట్ట ప్రకారం జైలు శిక్షతో పాటు జరిమానా విధించబడుతుందని అన్నారు. కాగా, ప్రతి స్కానింగ్ సెంటర్ లో నిర్ణీత రుసుమును మాత్రమే వసూలు చేయాలని, చార్జెస్ గురించి తెలియజేసేలా పట్టికను ప్రతి సెంటర్లో విధిగా ప్రదర్శించాలని అన్నారు. జిల్లాలో ఉన్న స్కానింగ్ కేంద్రాలన్నీ రికార్డులను, రిపోర్టులను క్రమం తప్పకుండా నమోదు చేయాలని, అలా చేయని వారికి రిజిస్ట్రేషన్, రెన్యూవల్స్ చేయకూడదని స్పష్టం చేశారు. లింగ నిర్ధారణ, భ్రూణ హత్యల నివారణ కోసం ఉద్దేశించిన చట్టాలపై జిల్లా వ్యా ప్తంగా విస్తృత స్థాయిలో అవగాహన ప్రజలను చైతన్యపర్చాలని సూచి ంచారు. ఆడపిల్ల ప్రాధా న్యతపై, బేటీ బచావో బేటి పడావో పై,పాఠశాలల్లో,కళాశాలల్లో, గ్రామ, మండల స్థాయి సమాఖ్య సమావేశాలలో,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో జరిగే అమ్మ ఒడి కార్య క్రమాల్లో,నెలవారి సమావేశాల్లో,ఆశాలు గృహ సందర్శనలో,ఐకెపి,మెప్మా,డీఆర్డీఏ సమా వేశాలలో వివిధ శాఖల సమన్వయంతో విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సమా వేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ,ఐఎంఏ ప్రతినిధి డాక్టర్ శ్రీనివాస్,లీగల్ సెల్ ప్రతినిధి జి.రవిప్రసాద్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-07-2025


# దాశరథి సాహిత్య వారసత్వాన్ని కొనసాగించాలి

## తెరసం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ కల్చరల్



దాశరథి కృష్ణమాచార్య సాహిత్య వారసత్వాన్ని కొనసాగించి నప్పుడేహోతెలంగాణ తీరుతెన్నులను మార్చగలమని, సాహితీ వేత్తలు ప్రజల పక్షం నిరంతరం పోరాటం సాగించాలన్నది ప్రజా కవి దాశరథి జీవితం నేర్పే గొప్ప పాఠమని తెలంగాణ రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఘనపురం దేవేందర్ అన్నారు. మంగళవారం రాత్రి సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం సమావేశ మందిరంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో జరిగిన మహాకవి దాశరథి శత జయంతి ఉత్సవ సభలో ఆయన మాట్లాడారు. దాశరథి శత జయంతి సంవత్సరం వేళ కవులు రచయితలు దాశరథిని అధ్యయనం చేసి ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా జరిగిన కవి సమ్మేళనంలో "బొగ్గు ముక్క రాసిన ప్రేమ లేఖ" అనే కవితను వినిపించారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు శాసన మండల సభ్యురాలు కల్వకుంట్ల కవిత ఘనపురం దేవేందర్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహాకవి దాశరథి తనయుడు దాశరథి లక్ష్మణ రావు, సీనియర్ జర్నలిస్ట్ కే. శ్రీనివాస్, తెలంగాణ రచయిత సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ నాళేశ్వరం శంకరం, ప్రముఖ కవి డాక్టర్ అమ్మంగి వేణుగోపాల్, డాక్టర్ వజ్జల శివ కుమార్, రామోజు హరగోపాల్, డాక్టర్ కాంచనపల్లి, రంగు నవీనాచారి, మౌనశ్రీ మల్లిక్, ఒద్దిరాజు ప్రవీణ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

# శాంతియుత ధర్నాకు న్యాయవాదుల సంఘీభావం



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

బౌద్ధ మతేతరుల నుంచి బీహార్ లోని బోధ్ గయా విముక్తి కోసం నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ధర్నా చౌక్ లో నిర్వహిస్తున్న పది రోజుల శాంతియుత ధర్నా ప్రదర్శన కార్యక్రమంలో నిజమాబాద్ జిల్లా న్యాయవాదులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏదైతే 1949లో ఏర్పాటు చేసిన బీటీ యాక్ట్-1949 యాక్టును వెంటనే రద్దు చేయాలని, ఆ బౌద్ధ గాయాలు భౌద్దులకు అప్పజెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఇందులో భాగంగా బాస రాజేశ్వర్, డాక్టర్ పులి జైపాల్, బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా నాయకులు రాంజీ చారువాక, శ్రీధర్, ప్రజాసంఘాల, జెవివి నాయకులు కోయేడి నర్సింహులు, సావెల్ గంగాధర్ పాల్గొని సంఘీభావం తెలిపారు.

# నాగులవంచ గ్రామంలో 16 మంది లబ్ధిదారులకు

## సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రూ.6.49 లక్షల చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన 16 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ. 6,49,500 చెక్కులు మంజూరు అయ్యాయి. ఈ చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వరరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంభం వీరభద్రం మరియు కాంగ్రెస్ నాయకుల సమక్షంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కొక్కో నరసింహారావు 60,000,చిట్టిపోగు అమరమ్మ 20,000,కంభం సరోజిని 60,000,తన్నీరు భద్రమ్మ 40,000,అంబటి సైదేశ్వరరావు 60,000,బైరు సైదమ్మ 60,000, అంబటి వెంకట నరసమ్మ 20,000,మేడ కోటేశ్వరి 60,000,బైరు చిన్న సైదులు 40,000,కంభం రాఘవులు 29,000,కంభంమంగతాయి25,500,కిలారి రామారావు 60,000,కన్నేటి జయలక్ష్మి 60,000,బట్టు కృష్ణ 23,000,మేకల తిరుపమ్మ 20,000. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంచుమర్తి రామకృష్ణ, దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగయ్య, ఎల్లంపల్లి అప్పారావు, ముత్తినేని వెంకటేశ్వర్లు, గురజాల జయకుమార్, నెల్లూరు రమేష్, ఎల్లంపల్లి సీతారామయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆలస్యం శంకర్రావు, బోయల నాగరాజు, కొక్కు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# రెంజల్‌లో విషాదం...పురుగుల మందు తాగి వివాహిత ఆత్మహత్య...

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి / రెంజల్



నిజామాబాద్ జిల్లా రెంజల్ గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. 28ఏళ్ల వివాహిత బెగారి సింధుజ పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుంది. నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ బుధవారం తెల్లవారుజామున ఆమె తుది శ్వాస విడిచింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, మంగళవారం ఉదయం సింధుజ ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగింది. ఆమె భర్త రవి కుమార్మరియు,ఇంటి పక్కవారు వెంటనే గమనించి, ఆమెను నిజామాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూనే సింధుజ బుధవారం తెల్లవారుజామున మరణించింది. సింధుజ గత కొంతకాలంగా మానసిక సమస్యలతో బాధపడుతోంది. తాను ఆత్మహత్య చేసుకుంటానని పలుమార్లు కుటుంబ సభ్యులకు చెప్పింది. ఇంట్లో వారు కౌన్సిలింగ్ ఇచ్చినప్పటికీ ఆమె ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదని కుటుంబ సభ్యులు వెల్లడించారు. మృతురాలి తండ్రి మొద్దలు సురేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు రెంజల్ ఎస్సై చంద్రమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఎడపల్లిలో బీజేపీ మండల స్థాయి సమావేశం..

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం...






టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఎడపల్లి మండలంలో బీజేపీ మండల స్థాయి సమావేశం బుధవారం నిర్వహించారు. బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు కోల ఇంద్రకరణ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఎన్నికల వ్యూహరచన,పార్టీ బలోపేతం వంటి కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా బోధన్ నియోజకవర్గ నాయకులు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డీ మోహన్ రెడ్డి మాట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించేందుకు కార్యకర్తలు సమన్వయంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, బీజేపీ సిద్ధాంతాలను వివరించాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారించాలని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రభారి నాగుల లక్ష్మీనారాయణ,అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్, జిల్లా కార్యదర్శి రామచందర్, ప్రధాన కార్యదర్శులు గెంటే శ్రీనివాస్, సాయివేణు, మల్లెపూల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. వివిధ గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు హాజరయ్యారు.

# పెద్ద మల్లారెడ్డి పిఏసిఎస్‌ను తనిఖీ చేసిన డిఎస్ఓ,రామ్మోహన్

## రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశం

టైమ్స్ ఆఫ్ వార్త – బిక్కనూర్



భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయసహకార సంఘాన్ని తనిఖీ చేశారు. రైతులకు కావాల్సిన అన్ని రకాల ఎరువులను అందుబాటులో ఉంచాలని జిల్లా సహ కార అధికారి రామ్మోహన్ సూచించారు. బుధవారం పెద్ద మల్లారెడ్డి సొసైటీ లో ఉన్న ఎరువుల రిజిస్టర్లను ఆయన పరిశీలించారు. ప్రస్తుతం సొసైటీలో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ.. రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ఆయన వెంట మానిటరింగ్ అధికారి సురేష్, సీఈఓ మోహన్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎరువుల కొరతను నివారించాలి

## రైతులకు వెంటనే ఎరువులను సరఫరా చేయాలి

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్

టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ / వర్ని



ఎరువుల కొరతను నివారించడంతో పాటు రైతులకు వెంటనే ఎరువులను సరఫరా చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు డిమాండ్ చేశారు. వర్ని మండల కేంద్రంలో జరిగిన పార్టీ కార్యకర్తల రాజకీయ శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులను ప్రారంభించిన సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు మాట్లాడుతూ డి ఏ పి, తదితర సేంద్రియ ఎరువుల వాడకం కోసం రైతులు ఎరువుల గోడౌన్ లో వద్ద, ఫర్టిలైజర్ షాపుల వద్ద బారులు తీరి ఎరువుల కొరకు ఎదురు చూస్తున్నారని, సకాలంలో ఎరువులు అందని యెడల రైతులు ఎదుగుతున్న పంటలను కాపాడుకోలేరని అన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి ఎరువులను అడిగి చేతులు దులుపుకోవడం కాదని, అందరికీ ఎకరానికి 5 బస్తాల చొప్పున డిఏపీని సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనేక గ్రామాల్లో రైతులు ఎరువులు కొరకు రోజు ఎదురు చూసే పరిస్థితి వచ్చిందని ఆయన అన్నారు. అదేవిధంగా వర్ని ప్రాంతంలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పేదలకు కాకుండా అక్రమార్కులు ఆక్రమించుకునే పరిస్థితులు వస్తున్నాయని, వాటిని అరికట్టి అర్హులైన పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను ఇవ్వాలని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో అక్రమాలు జరుగుతున్నట్టు ఆరోపణలు వస్తున్నాయన్నారు. అవినీతిని అరికట్టి అర్హులైన పేదలకే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసి నిర్మించి ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అర్హులైన పేదలతో ఆందోళన చేయాల్సి వస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వర్ని ఏరియా కార్యదర్శి నన్నే సబ్, ఏరియా కమిటీ సభ్యులు లక్ష్మణ్, భీమయ్య, సాయిలు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయితీ యూరియా దుర్వినియోగం కాకుండా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రైతు సంక్షేమంలో భాగంగా వ్యవసాయ సాగుకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీ యూరియా పక్కదారి పట్టి, దుర్వినియోగం కాకుండా టాస్క్ బృందాలు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమంలో భాగంగా రాయితీ యూరియాను రైతులకు అందిస్తుందని, ఇదే అదనుగా నకిలీ యూరియాను తయారుచేసి విక్రయించేందుకు ప్రయత్ని స్తున్నారని, దీనివల్ల రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని తెలిపారు. ఈ చర్యలు నివారించేందుకు మండల, డివిజన్, జిల్లాస్థాయి బృందాలను జరిగిందన్నారు. మండల స్థాయి బృందంలో తహశీల్దార్, మండల వ్యవసాయ అధికారి, స్టేషన్ హౌస్ ఆఫీసర్ ఉంటారని, డివిజన్ స్థాయి బృందంలో రాజస్వ మండల అధికారి, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, ఎసిపి, డిఎస్పిలు ఉంటారని, జిల్లా స్థాయి బృందంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ), జిల్లా వ్యవసాయ అధికారి, డిసిపి ఉంటారని వివరించారు. బృంద సభ్యులు తమ పరిధిలోని అనుమానిత తయారీ కేంద్రాలు, అనధికారక డిఈఎఫ్ ఆకస్మికంగా సందర్శించి, తనిఖీలు నిర్వహించాలని, తనిఖీల సమయంలో అనుమానిత యూరియా నిల్వలు లభించినట్లయితే స్వాధీన పరుచుకోవాలని, యూరియా నమూనా సేకరించి, వేప నూనె పూత ఉండడంపై ల్యాబ్ పరీక్ష నిర్వహించాలని సూచించారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకోవాలని, బృంద సభ్యులు తాము తనిఖీ చేసిన నివేదికలు ప్రతివారం జిల్లా వ్యవసాయ అధికారికి తప్పనిసరిగా సమర్పించాలని తెలిపారు.

# 'మహాలక్ష్మి పథకం కింద 200 కోట్ల ప్రయాణికులకు ప్రయోజనాల వేడుకలు'

## హాజరైన అదనపు కలెక్టర్ అంకిత్, టీజీఎస్ఆర్టిసి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమన్

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రం లోని ప్రధాన బస్ స్టాండ్ లో మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ప్రయాణికులకు రూ. 6,680/- కోట్ల ప్రయోజనాల వేడుక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ అంకిత్, టీ జి ఎస్ ఆర్ టి సి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పి. సోలమన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. మహాలక్ష్మి పథకం ద్వారా అర్హత కలిగిన లబ్ధిదారులకు మెరుగైన రవాణా సేవలు, ఉచిత ప్రయాణ సౌకర్యాలను అందించటం ఈ పథకం ప్రధాన లక్ష్యమని అధికారులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా అధికారులు, ప్రముఖులు ప్రయాణికులతో ముఖాముఖి మాట్లాడారు. వారి అభిప్రాయాలను స్వీకరించారు. అనంతరం మహాలక్ష్మి పథకం ద్వారా అందుతున్న లబ్ధిలు, విధానాలు, ప్రయోజనాల గురించి వారికి సమగ్రంగా వివరించారు. తరచుగా ఆర్ టి సి బస్సులలో ప్రయాణించే పది మంది మహిళలను ఎంపిక చేసి వారిని శాలువాలతో సత్కరించి వారికి చీరలను బహుమతిగా అందజేశారు. ఇందులో భాగంగా నిర్వహించిన ముగ్గుల పోటీలో గెలుపొందిన పది మంది స్కూల్ విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ మధు సుధన్, డిపో మేనేజర్లు బి. ఎస్. ఆనంద్, ఎన్. సాయన్న, అధికారులు , ఉద్యోగులు, ప్రయాణికులు పాల్గొన్నారు.



since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-07-2025


# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆసుపత్రి పర్యవేక్షకులు హరిష్ చంద్రారెడ్డి, ఆర్ఎంఓ లు భీష్మ, శ్రీధర్ లతో కలిసి సందర్శించి, వార్డులు, ల్యాబ్, ప్రజలకు అందిస్తున్న ఆహారం నాణ్యత, వైద్య సేవలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రాథమిక, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో మెరుగైన వైద్య సేవలు అందించే దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఆసుపత్రిలో అవసరం అయినా వైద్య పరికరాల కొరకు అందించిన ప్రతిపా దనలను పరిశీలించడం జరుగుతుందని, ప్రతిరోజు 800 నుండి 1 వేయి మంది ప్రజలు ఆసుపత్రిలో వైద్య సేవలు పొందుతున్నారని తెలిపారు. ప్రస్తుతం కొనసాగుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలో అప్పటి అవసరాలకు అనుగుణంగా ఏర్పాట్లు చేయడం జరిగిందని, అధునాతన సాంకేతిక పరికరాలు, వార్డులు ఇతర అన్ని సౌకర్యాలతో కూడిన ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణం కొనసాగుతుందన్నారు. రోగులకు అందిస్తున్న ఆహార నాణ్యత పరిశీలించడం జరిగిందని, ఆస్పత్రిలో పారిశుధ్య నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో జ్వరం వార్డును ఏర్పాటు చేసి, 150 పడకలను అందుబాటులో ఉంచడం జరిగిందని, బెల్లంపల్లి, చెన్నూరులలో గల 100 పడకల సామాజిక ఆసుపత్రులు, లక్షెట్టిపేట మండల కేంద్రంలో గల 30 పడకల సామాజిక ఆసుపత్రిలో జ్వర బాధితుల కొరకు ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పక్క జిల్లా అయిన ఆసిఫాబాద్, పక్క రాష్ట్రం లోని సిర్వంచ నుండి 4 మంది మలేరియా బాధితులు వైద్య సేవలు పొందుతున్నారని, జిల్లాలో మలేరియా కేసులు లేవని తెలిపారు. బయట నుండి వచ్చిన వారి ద్వారా మలేరియా వ్యాప్తి చెందకుండా నియంత్రణ చర్యలు చేపడుతున్నామన్నారు. దోమల వృద్ధిని అరికట్టేందుకు నీటి నిల్వలను తొలగించడం, బ్లీచింగ్ పౌడర్, ఆయిల్ బాల్స్ పిచికారి చేయడం వంటి చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సీజనల్ వ్యాధులు, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపడుతున్నామని, వ్యాధుల నియంత్రణపై పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎవరికైనా జ్వర లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను సంప్రదించి, వైద్య చికిత్స పొందాలని సూచించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి, హాజీపూర్ మండలం గుడిపేటలో నిర్మితమవుతున్న ప్రభుత్వ వైద్య కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి అధిక ప్రాధాన్యతనిస్తూ, వైద్య రంగాన్ని బలోపేతం చేసే విధంగా చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వ ఆసుపత్రి, వైద్యులు, సిబ్బంది సంఖ్యను పెంపొందించేందుకు ప్రభుత్వం వైద్య కళాశాల నిర్మాణాలను చేపట్టిందని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రత్యేక దృష్టి సారించి, నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు, వైద్యులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# నాగులవంచ జూనియర్ కళాశాలలో సంపూర్ణ బంద్..

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని




ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని నాగులవంచ కళాశాల కమిటీ ఆధ్వర్యంలో నాగులవంచ, లోని ప్రైవేట్ ప్రభుత్వ స్కూల్స్, నాగులవంచ జూనియర్ కళాశావిలల బంద్ బుధవారం రోజు నిర్వహించారు. రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పెండింగ్లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్ మెన్స్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, గురుకులాలకు జనరల్ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ కమిటీ కార్యదర్శి పరికిపల్లి. వేణుగోపాల్, అధ్యక్షుడు వేముల సాయికుమార్, మరియు గార్లపాటి కిరణ్, చింతల వెంకటేష్, కొలికపోగు నాగ చైతన్య, కొరట్ల జస్వంత్ మొదలైన వారు పాల్గొని బంద్ నిర్వహించారు.

# అక్రమంగా అరెస్టు చేసిన యుఎస్ఎఫ్ఐ నాయకులను వెంటనే విడుదల చేయాలి

**జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది సూరి డిమాండ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




అక్రమంగా అరెస్టులు చేసిన యుఎస్ఎఫ్ఐ నాయకులను వెంటనే విడుదల చేయాలని యు ఎస్ ఎఫ్ ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది సూరి డిమాండ్ చేశారు. తెలంగాణా రాష్ట్ర వ్యాప్తంగా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో విద్యా రంగా సమస్యలు పరిష్కరించాలని చలో సెక్రటేరియట్ నిర్వహించబోతున్న నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని అడ్డుకునే ప్రయత్నంలో భాగంగా నాయకులను ప్రివేంటివ్ పేరుతో ముందస్తు అరెస్టులు, అక్రమంగా అర్ధ రాత్రులు ఇళ్లలోకి వచ్చి ప్రజాస్వామ్య విరుద్ధంగా అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ ఎన్టీఆర్ చౌరస్తాలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టి బొమ్మ దహనం చేస్తుండగా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ నియంతృత్వంగా దిష్టిబొమ్మను లాక్కుని ప్రశ్నించే గొంతులను అణిచివేయడం దుర్మార్గమని జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్ది సూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ రకమైన నిర్భంధాలతో ఉద్యమాలని ఆపలేరన్నారు. తక్షణమే విద్యారంగా సమస్యలని పరిష్కరించాలని, అరెస్టు చేసిన నాయకులని విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రశ్నించే గొంతులంటే ఈ ప్రభుత్వానికి ఎందుకింత భయం అని హేద్దేవా చేసారు. విద్యారంగం పట్ల చిత్తశుద్ధి లేకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తున ఉద్యమాలుంటాయన్నారు.ఈ కార్యక్రంలో జిల్లా ఉపాధ్యక్షులు వేణుగోపాల్, జిల్లా సహాయ కార్యదర్శి మారుతి, నగర ఉపాధ్యక్షుడు బాబురావు, నాయకులు వరదరాజు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

**వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్





వైద్యారోగ్య శాఖ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకాన్ని పెంపొందించాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి బుధవారం కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రభుత్వ ఆసుపత్రులు, పీ.హెచ్.సీ ల పనితీరును వైద్యాధికారులతో సమీక్షించారు. ఆయా కార్యక్రమాల అమలు తీరు, సాధించిన పురోగతిపై సమీక్ష జరిపారు. అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో వ్యాక్సినేషన్ వంద శాతం జరగాలని కలెక్టర్ సూచించారు. టీబీ ముక్త్ భారత్ కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ, జిల్లాలో క్షయ వ్యాధి నిర్మూలనకు చిత్తశుద్ధితో కృషి చేయాలని అన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ పరీక్షలను విరివిరిగా నిర్వహించాలని, పాజిటివ్ వచ్చిన వారు క్రమం తప్పకుండా చికిత్స చేయించుకునేలా పక్కాగా పర్యవేక్షణ జరపాలన్నారు. వారికి ఆరు నెలల పాటు పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని కలెక్టర్ సూచించారు. వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులను నియంత్రించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎక్కడైనా విష జ్వరాలు వంటివి సోకితే, పరిసర ప్రాంతాల వారికి కూడా రక్త పరీక్షలు నిర్వహించాలని, పారిశుధ్య పనులు, ఫాగింగ్ పక్కాగా జరిగేలా చూడాలన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో, వసతి గృహాలలో విద్యార్థులకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని అన్నారు. అన్ని ఆరోగ్య కేంద్రాల పరిధిలో స్కానింగ్ సెంటర్ల పనితీరును పర్యవేక్షిస్తూ, లింగ నిర్ధారణ పరీక్షలు జరుగకుండా నిఘా ఉంచాలని, ఆకస్మిక తనిఖీలు చేయాలని సూచించారు. మాతా శిశు మరణాలు సంభవించకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని, అప్పుడే పుట్టిన శిశువు మొదలుకుని చిన్నారులకు నిర్ణీత వ్యాక్సిన్ లు ఇచ్చేలా చూడాలన్నారు. గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారికి తగు వైద్య సేవలు అందిస్తూ సాధారణ కాన్పులు జరిగేలా కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ అంకిత్, వైద్యారోగ్య శాఖ అదనపు డైరెక్టర్ అమర్ సింగ్, డీఎంహెచ్ఓ డాక్టర్ రాజశ్రీ, డిప్యూటీ డీఎంహెచ్ఓ తుకారాం రాథోడ్, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డాక్టర్ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు-ఆదిలాబాద్ కొత్త రైల్వే లైన్ మంజూరు

**ఎంపీ అర్వింద్ కి లేఖ ద్వారా తెలియజేసిన రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్**

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి



నిజామాబాద్ లో రైల్వే సౌకర్యాలు విస్తరణకు సంబంధించి మరో ప్రాజెక్ట్ కి ముందడుగు పడింది. గత రెండేళ్లుగా ఆర్మూర్ మీదుగా పటాన్ చెరు - ఆదిలాబాద్ మధ్య కొత్త రైల్వే లైన్ వేయాలని నిజామాబాద్ ఎంపీ అర్వింద్, రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ను పలుమార్లు కోరిన సంగతి తెలిసిందే. తాజాగా ఈ ప్రాజెక్టు మంజూరు అయ్యిందని రైల్వే మంత్రి, ఎంపీ అర్వింద్ కు లేఖ రాసారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి డీపీఆర్ తయారు చేస్తున్నారని, డీపీఆర్ పూర్తయిన తర్వాత తదుపరి చర్యలు చేపడతామని మంత్రి లేఖలో పేర్కొన్నారు. కాగా తన విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించి, ఉత్తర తెలంగాణలో ముఖ్యమైన నూతన రైల్వే లైన్ మంజూరు చేసినందుకు ఎంపీ అర్వింద్, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

# పౌల్ట్రీ ఫారంలో యూరియా వాడకంపై తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి





వ్యవసాయ శాఖ కమిషనర్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బుధవారం ఎడపల్లి మండలంలోని పోచారంలో గల మహమ్మద్ నయీమ్ పౌల్ట్రీ ఫారంలో యూరియా వాడకం జరుగుతోందా లేదా అని అధికారులు సంయుక్తంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో తహసీల్దార్ ఎడపల్లి దత్తాత్రి, మండల ఎస్సై రమ, మరియు వ్యవసాయ అధికారి సిద్ధిరామేశ్వర్ పాల్గొన్నారు. పౌల్ట్రీ ఫారంలో నిర్వహించిన క్షుణ్ణమైన తనిఖీ అనంతరం,అధికారులు అక్కడ ఎటువంటి యూరియా నిల్వలు లేవని నిర్ధారించారు.పౌల్ట్రీ పరిశ్రమలో అక్రమ యూరియా వాడకంపై వస్తున్న ఫిర్యాదుల నేపథ్యంలో ఈ ఆకస్మిక తనిఖీ జరిగింది. భవిష్యత్తులోనూ ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# యూరియా కొరకు రైతులు ఆందోళన చెందవద్దు

**మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



వానాకాలం సీజన్ కు గాను సరిపడా స్టాకును జిల్లా వ్యవసాయ శాఖ ద్వారా ఎప్పటికప్పుడు తెప్పించడం జరుగుతుందని, రైతులు యూరియా ఎరువు కొరకు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మండల వ్యవసాయ అధికారిని జి కిరణ్మయి తెలిపారు. బుధవారం మండలంలోని ఎరువుల దుకాణాలను, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం గోదామును ఆమె తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఎవరైనా డీలర్లు ఎరువులను అధిక ధరలకు అమ్మినా అలాగే రైతులకు ఇతర ప్రొడెక్టులను లింక్ చేసి, అమ్మినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ ఎరువుల దుకాణము నందు స్టాకు నిలువలు, ధరల పట్టిక తప్పనిసరిగా ప్రదర్శించాలని సూచించారు. రైతులు అధిక మోతాదులో ఎరువులను వాడి, పంట భూములను నిస్సారం చేయకూడదని, అదే విధంగా రైతులు నానో యూరియా, నానో డీఏపీ ల పైన మొగ్గు చూపాలని సూచించారు.ఈ వానాకాలం సీజన్ కు గాను రైతులకు కావలసినవి అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించడం జరిగిందని తెలిపారు. వ్యవసాయానికి సంబంధించిన సందేహాలు, సలహాలకు మండల వ్యవసాయ అధికారిని లేదా వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.

# దుర్గ భవాని అమ్మవారికి వైభవోపేతంగా బోనాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని స్థానిక కేకే 1 సిఎస్పీ ప్రాంతంలో గల దుర్గ భవానీ ఆలయం ఆధ్వర్యంలో బుధవారం ఆషాడ మాసం బోనాల మహోత్సవ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. బోనాల మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు పట్టణంలోని వెంకటేశ్వర దేవస్థానం నుండి ఆలయం వరకు బోనాలతో,పోతురాజు వేషధారణలతో, డబ్బు చప్పులతో,కోలాటం,ఆటపాటలతో శోభయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ లు ముఖ్యఅతిథులుగా హాజరై, బోనాల మహోత్సవంలో పాలు పంచుకు న్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ పూజారి నర్సింగ్ భవాని మాట్లాడు తూ,ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండాలని,ప్రజలందరి యోగక్షేమాలు చూసుకోవాలని అమ్మ వార్లను వేడుకున్నారు. బోనాల ఊరేగింపులో భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ఆలయ అర్చకులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బిసి జర్నలిస్టులు ఏకం కావాలి

**ప్రభుత్వం స్పందించి జర్నలిస్ట్ కోటా కింద ఎమ్మెల్సీ నీ ఏర్పాటు చేయాలి**

**భవిష్యత్ కార్యాచరణ కు బీసీ జర్నలిస్ట్ జే.ఏ.సి ఏర్పాటు**

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




బిసి జర్నలిస్టులు ఏకం కావాలని బిసి జర్నలిస్టులు ఫోరం జె.ఎ.సి చైర్మన్ నీలకంఠం పిలుపునిచ్చారు. బిసి జనాభా దామాషా ప్రకారం ప్రభుత్వం స్పందించి జర్నలిస్ట్ కోటా కింద ఎమ్మెల్సీ నీ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బిసి జర్నలిస్టుల భవిష్యత్ కార్యాచరణ కు బీసీ జర్నలిస్ట్ జే.ఏ.సి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బుధవారం హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రాష్ట్ర బిసి జర్నలిస్టు జే.ఏ.సి అధ్వర్యంలో బిసి జర్నలిస్టుల ఆత్మీయ సమావేశం, భవిష్యత్తు కార్యాచరణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు బిసి జర్నలిస్టు నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ ముదిరాజ్ జర్నలిస్ట్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతల నీలకంఠం, తెలంగాణ గౌడ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్, యాదవ జర్నలిస్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకల కృష్ణ, అమర్, పద్మశాలి జర్నలిస్టు సంఘం అధ్యక్షులు వీరు మాట్లాడుతూ బిసి జర్నలిస్టు లు ఏకం కావాలని పిలుపు నిచ్చారు. రాజకీయ నాయకులకు సలహాలు సూచనలు ఇచ్చే జర్నలిస్టులు మన బాగు గురించి నిర్ణయాలు తీసుకోవడం లేదు అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో పోటీ చేసే బిసి ల అందరిని గెలిపించుకోవాలని పిలుపు నిచ్చారు. అలాగే మన కోసం చట్ట సభల్లో మన గొంతు వినిపించడానికి జర్నలిస్ట్ కోట కింద ఎమ్మెల్సీ ని ప్రభుత్వం ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ పదవి ఇంకా కొద్ది నెలల్లో రెండు సంవత్సరాలు కాలం ముగుస్తుంది కావున కాల పరిమితి అయిపోగానే బిసి జర్నలిస్టులకు ప్రెస్ అకాడమీ చైర్మన్ కేటాయించాలి అని డిమాండ్ చేశారు. బీసీ జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు విద్యాసంస్థలు ప్రైవేటు కళాశాలలో 50% రాయితీ కల్పించాలని,ఇలా అనేక రకమైన విషయాలపై జర్నలిస్టుల సమస్యలపై, ఇళ్ల స్థలాలు, ఇళ్ల నిర్మాణం, అక్రిడేషన్ కార్డు, హెల్త్ కార్డు, ఇన్సూరెన్స్, ఉచిత వైద్య సౌకర్యం, చిన్నతరహా పత్రికలు, యూట్యూబ్ ఛానల్ అతి త్వరలో ప్రభుత్వం గుర్తించి అక్రిడేషన్ కేటాయించాలని ఏబిసిడి వర్గీకరణ తీసివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్ట్ లు డాక్టర్ జానకిరామ్ సిఆర్, దాదే వెంకటేష్ పటేల్ , బోయిన్ శ్రీనివాస్, మల్లేష్, వెంకటోల శివకృష్ణ గౌడ్, పంతం వెంకటేశ్వర్లు పటేల్, కుల్ల రాజుపటేల్, వాసాల బాలరాజు పటేల్,శ్యామ్ సుందర్ పటేల్, సుగ్రీవుడు, బంటు, సైదులు, వేణు గోపాల్, కిరణ్, గడ్డం ప్రశాంత్ కుమార్, సత్యనారాయణ, జర్నలిస్ట్ మహిళా ప్రవల్లిక తోపాటు అన్ని బిసి సంఘాల జె.ఏ.సి జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

గురువారం,
24-07-2025



## పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- మహిళా సంఘాల వ్యాపారాలకు చేయూత
- అన్ని వర్గాల సంక్షేమానికి అండగా ప్రభుత్వం
- సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాల పెంపునకు కృషి
- రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి/మందమర్రి:-




పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, భూగర్భ గనుల శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి తెలిపారు. బుధవారం మండలంలోని అందుగులపేటలో గల సాయిమిత్ర గార్డెన్స్ లో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాలు - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య, బెల్లంపల్లి ఏసిపి ఏ రవికుమార్, మండల తహాశీల్దార్ సతీష్ కుమార్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి వివేక్ మాట్లాడుతూ, రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ క్రమంలో పేద ప్రజల కొరకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అధికార యంత్రాంగం సమన్వయంతో అమలు చేస్తూ, ప్రతి లబ్ధిదారుడికి సంక్షేమ ఫలాలు అందే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుత ందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ప్రతి నియోజకవర్గా నికి 3500 ఇండ్లు మంజూరయ్యాయని, బేస్మెంట్ వరకు నిర్మించుకున్న దాదాపు 1 వేయి మంది లబ్ధిదారుల ఖాతాల లో నగదు జమ చేయడం జరిగిందని తెలిపారు. నిబంధనల ప్రకారం లబ్ధిదారులు 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని, తద్వారా బిల్లు మంజూరు ప్రక్రియ త్వరగా జరుగుతుందని, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ప్రభుత్వం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ఈ అవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇల్లు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, పేదల సొంతింటి కల నెరవేరుస్తుందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రతి నెల 200 యూనిట్ల విద్యుత్ ఉచితంగా అందించడంతో పాటు 500 రూపాయలకే రాయితీ గ్యాస్ సిలిండర్ అందించడం జరుగుతుందన్నారు. మహిళలకు రాష్ట్రమంతా ఉచిత బస్సు ప్రయాణం అందిస్తూ, దాదాపు 18 వందల కోట్ల రూపాయలు ప్రభుత్వం ఖర్చు చేసిందని, మహిళలపై ఒక్క పైసా భారం పడకుండా ఉచిత ప్రయాణం అందిస్తుందని తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకంతో 10 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్యం అందిస్తుందని, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా దాదాపు 900 కోట్ల రూపాయలు లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని, మహిళా శక్తి సంబరాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వడ్డీ లేకుండా రుణ సదుపాయాన్ని కల్పించి, బ్యాంకు లింకేజీ చేసి కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్ష్యంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. గత సంవత్సరం బ్యాంకు లింకేజీతో 468 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, జైపూర్, మందమర్రి మండలాలకు చెందిన 1031 స్వయం సహాయక సంఘాల సభ్యులకు 2 కోట్ల 35 లక్షల రూపాయలు వడ్డీ లేని రుణం అందించడం జరిగిందని తెలిపారు. మహిళలు చిన్న పరిశ్రమలతో పాటు రైస్ మిల్లులు, పెట్రోల్ బంకులు వంటి వ్యాపారాలు చేసేందుకు ప్రభుత్వం ప్రోత్సహిస్తుందన్నారు. 5 లక్షల రూపాయల వరకు రుణ సదుపాయంలో 7 శాతం వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని, సంక్షేమ పథకాల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత గల లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 510 పాఠశాలలలో అభివృద్ధి పనులు చేయడం జరిగిందని, ఈ విద్యా సంవత్సరంలో 7 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరారని, ఇందులో స్వయం సహాయక సంఘాల సభ్యుల పాత్ర ఎంతో ఉందని తెలిపారు. విద్యార్థుల ఫేస్ రికగ్నైజేషన్ తో హాజరు తీసుకోవడం జరుగుతుందని, ఇప్పటి వరకు 70 శాతం హాజరు నమోదు అవుతుందని, దీనిని 85 నుండి 90 శాతానికి పెంపొందించే విధంగా చర్యలు తీసుకు ంటున్నామని తెలిపారు. చిన్న యూనిట్‌తో వ్యాపారం ప్రారంభించి పెద్ద యూనిట్‌ల వరకు ఎదిగేందుకు స్వయం సహాయక సంఘాలకు ప్రభుత్వం ప్రోత్సాహం అందిస్తుందని తెలిపారు. జిల్లాలో దాదాపు 6 వేల మంది మహిళలు రుణం పొంది యూనిట్లను ప్రారంభించి నిర్వహిస్తున్నారని తెలిపారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించేందుకు అధికార యంత్రాంగం సమన్వయం తో పని చేస్తుందని తెలిపారు. అనంతరం 161 స్వయం సహాయక సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా 14 కోట్ల 80 లక్షల రూపాయల రుణ సదుపాయం చెక్కును అందించారు. 6 లక్షల 30 వేల 487 రూపాయల రుణబీమా చెక్కును 6 మంది లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

డి.వై.ఎఫ్.ఐ చింతకాని మండల కార్యదర్శి గడ్డం విజయ్.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జరిగే రాష్ట్రవ్యాప్త స్కూల్స్, జూనియర్ కళాశాలల బంద్ చేసిన చింతకాని మండలం వ్యాప్తంగా బంద్ నిర్వహించారు. రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పెండింగ్లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్ మెన్షన్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, గురుకులాలకు జనరల్ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు బంద్ నిర్వహించాము ఈ బంద్ విజయవంతం కోసం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యార్థులు విద్యావేత్తలు మేధావులు విద్యార్థులు తల్లిదండ్రులు సహకరించి బంద్ ను జయప్రదం చేయాలని అదేవిధంగా బంద్ సందర్భంగా నిర్వహించే ర్యాలీలో విద్యార్థులు అత్యధిక సంఖ్యలో పాల్గొని నిద్రపోతున్నటువంటి ప్రభుత్వాన్ని కళ్ళు తెరిపించే విధంగా చేయాలని కోరారూ.విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఈ రోజు వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త స్కూల్స్, జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నాం. ఆయన పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో డి.వై.ఎఫ్.ఐ నాయకులు భయ్యా బాలాజీ , దేశబోయిన ఉపేందర్, వేల్పుల నరేష్.వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో బంద్

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చింతకాని మండలంలోని కోడుమూరు రాఘవపురం లచ్చగూడెం చింతకాని గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను ఏఐఎస్ఎఫ్ చింతకాని మండల నాయకులు రాజేష్ మురళి అఖిలు నవీన్ రామకృష్ణ రాకేష్ సాయి గౌతమ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలను బందు చేయించడం జరిగింది.

## భారతీయ జనతా పార్టీ చింతకాని మండల స్థాయి కార్యశాల

టైమ్స్ ఆఫ్ వార్త - చింతకాని




త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచుల ఎన్నికలకు శ్రేణులను సమాయత్తం చేసే విధంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు చింతకాని మండల కార్యశాల నేడు చింతకాని కార్యాలయంలో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో జరిగింది. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసేలా ఎక్కువ ఓట్లు సాధించి విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించారు. అన్ని ఎంపీటీసీ స్థానాల్లో జడ్పిటిసి స్థానం లో అన్ని గ్రామ పంచాయతీల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని దీనికి తగిన విధంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేలా కార్యశాల జరిగింది. ఈ సమావేశానికి మండల ప్రబారీగా ముందడపు సుబ్బారావు, కన్వీనర్గాని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలు గోదా మంగయ్య ఉమ్మడి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు ఆలస్యం వరప్రసాద్, ఉపాధ్యక్షులు చింతల కృష్ణ, కోరిపెల్లి శ్రీను, కుందం అనంతరెడ్డి, కొండ వెంకన్న, కోట సికిందర్, చెన్నూరి నాగచారి, కనకపుడి నాగయ్య, మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

## చిన్నమండవలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతం

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం పరిధిలో చిన్నమండవ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల బంద్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘ నాయకులు మాట్లాడుతు రాష్ట్రంలో ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని పెండింగ్లో ఉన్న 8158 కోట్ల స్కాలర్షిప్స్ రియంబర్స్ మెన్షన్ విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజనాన్ని అమలు చేయాలని, గురుకులాలకు జనరల్ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను లెక్చరర్ పోస్టులను ఎంఈఓ డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీమ్ పెండింగ్ బకాయిలను విడుదల చేయాలని పలు విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం ఈరోజు బంద్ నిర్వహించారు. కమిటీ సభ్యులు అరుణ్ ప్రకాష్, ప్రవీణ్, శ్రీను ,ప్రసన్న, తిరుపతి రావు, వంశీ,వేణు, రాజు,మురళి, కిరణ్ మొదలైన వారు పాల్గొని బంద్ నిర్వహించారు.

## అవులూరి వెంకటరెడ్డికి నివాళులు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండలం కోమాట్లగూడెం గ్రామంలో సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి అవులూరి రామిరెడ్డి గారి వారి తండ్రి అవులూరి వెంకటరెడ్డి దశ దినఖర్మ కార్యక్రమంలో ఆయన చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించిన సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి దండి సురేష్ గారు సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి .కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏపూరి రవీంద్రబాబు, తాటి వెంకటేశ్వర్లు పావులూరి మల్లిఖర్జునరావుజిల్లా నాయకులు యేసు, సింగారపు సత్యనారాయణ ,సిపిఐ మండల కార్యదర్శి దూసరి గోపాలరావు సహాయ కార్యదర్శి అబ్బూరి మహేష్, మండల నాయకులు వెంకటనరసయ్య, ఏమిరెడ్డి సీతారాంరెడ్డి ,తాళ్లూరి యాదగిరి ,కొత్తపల్లి రమేష్ జానికిరాములు ,షేక్ దస్తగిరి, గోనుగుంట్ల వెంకన్న ,మట్టా రవి రాంబాబు తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలపై ఎస్.ఐ ఆంజనేయులు హెచ్చరికలు

ప్రాణాలు తీసే సెల్ఫీలు, ప్రమాదకర వంతెనలు!

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని గాంధారి ఎస్.ఐ. ఆంజనేయులు స్పష్టం చేశారు. మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాల్లో ప్రజలు పాటించాల్సిన కీలక సూచనలను ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. ఆంజనేయులు మాట్లాడుతూ.. పాత వంతెనలు, వాటర్‌ఫాల్స్ (జలపాతాలు) వద్దకు వెళ్లకూడదని సూచించారు. వర్షాల కారణంగా వంతెనలు బలహీనపడి ఒక్కసారిగా కూలిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. అలాగే, తడిసిన రాళ్లపై నడిచేటప్పుడు జారిపడి గాయపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని గుర్తుచేశారు. ప్రమాదకరమైన ప్రాంతాల్లో సెల్ఫీలు, వీడియోలు తీసుకుంటూ ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని ఆయన ప్రజలకు సలహా ఇచ్చారు. అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100కు కాల్ చేయాలని ఎస్.ఐ. ఆంజనేయులు తెలిపారు. ప్రజలు ఈ సూచనలను తప్పనిసరిగా పాటించి, సురక్షితంగా ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## బాన్సువాడలో ఘనంగా మాజీ డిసిసిబి చైర్మన్ జన్మదిన వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కార్యకర్తలు, నాయకులు,ప్రజాప్రతినిధులు, అభిమానులు, శ్రేయోభిలాషులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పోచారం భాస్కర్ రెడ్డి జన్మధిన వేడుకలు బుధవారం నాడు ఘనంగా నిర్వహించార.బాన్సువాడ నివాసంలో ఉదయం భాస్కర్ రెడ్డి తన తండ్రి, రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , తల్లి పుష్ప లకు పాదాభివందనం చేసిఆశీస్సులుతీసుకున్నారు.పోచారం భాస్కర్ రెడ్డి కి రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్దఅభిమానులు గజమాలతో సత్కరించి జన్మధిన శుభాకాంక్షలు తెలియజేశారు, అనంతరం బాన్సువాడ ప్రజాప్రతినిధులు, నాయకులు ఏర్పాటు చేసిన కేక్ కటింగ్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్ని మండలాల నుండి నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పోచారం అభిమానులు బాన్సువాడ లోని పోచారం నివాసానికి చేరుకొని శాలువాలతో, గజమాలలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.పోచారం భాస్కర్ రెడ్డి పుట్టిన రోజును పురస్కరించుకొని రెడ్ క్రాస్ సొసైటీ వారిఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదానశిబిరంలో పి.బి.ఆర్ అభిమానులు పాల్గొని రక్తదానం చేశారు ఈ సందర్భంగా వారికి పోచారం భాస్కర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

## "విద్యాసంస్థలు బంద్ విజయవంతం"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ నవీపేట్ మండలంలో బందు విజయవంతమైందని పిడిఎస్యు జిల్లా నాయకుడు రేహాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు గోవిందు తో కలిసి ఆయన మాట్లాడుతూ గురుకుల, ఎస్ఎంఎస్ హాస్టళ్లకు సొంత, నూతన భవన నిర్మించాలని డిమాండ్ చేశారు. పెండింగ్ స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ నవీపేట్ మండలంలో బందు విజయవంతంగా జరిగిందన్నారు. ఈ విద్యాసంస్థల బందుకు సహకరించిన విద్యా సంస్థల యాజమాన్యాలకు, విద్యార్థులకు, ప్రజానీకానికి, విప్లవ ధన్యవాదాలు తెలిపారు.

## కాలనీ సమస్యలపై కమిషనర్ కు వినతి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ నగరంలోని టైలర్స్ కాలనీలో ఉన్న స్థానిక సమస్యలపై మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి సుజాత మాట్లాడుతూ టైలర్స్ కాలనీలో గత 20 సంవత్సరాలుగా నెలకొన్న సమస్యలు ఇప్పటికీ పరిష్కారం కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు. ప్రజలు లేని చోట రోడ్లు, మురికి కాలువల నిర్మాణం జరుగుతున్నాయి కాని ప్రజలు ఉన్నచోట మురికి కాలువలు, సిసి రోడ్ ల నిర్మాణం జరగకపోవడం వల్ల మురికి నీళ్లు నిలిచి ఈగలు, దోమలతో విష జ్వరాలు సోకి ప్రజలు అనారోగ్య పాలవుతున్నారన్నారు. అంతేకాకుండా ఇండ్లలోకి విషపూరిత పాములు, తేలు, విషపురుగులు రావడం వల్ల భయభ్రాంతులకు గురవుతున్నారన్నారు. కాబట్టి ప్రజలు ఉన్నచోట ముందుగా మురికి కాలువలు, సీసీ రోడ్లు నిర్మించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో టైలర్స్ కాలనీలో ఉన్న స్థానిక సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ప్రత్యేక ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు లతా, జ్యోతి, భూలక్ష్మి, రుకుంబాయ్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎరువుల షాపుల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్



మాక్లూర్ మండలంలో గల ఎరువుల డీలర్ షాపులను మండల వ్యవసాధికారిని పి పద్మ బుధవారం తనికి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతిరోజు ఎరువుల అమ్మకం నిల్వల పట్టికను కచ్చితంగా మెయింటైన్ చేయాలని సూచించారు. అంతేకాకుండా ఎరువుల అధిక ధరలకు నమ్మితే చట్టరీత్యా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కర్షకులు యూరియాను అధిక మొతాడులో వాడకుండా, తగిన మోతాదులోనే వాడాలని సూచించారు. మాక్లూర్ మండలంలో ఎరువుల కొరత లేదని, ముఖ్యంగా యూరియా ఎంత అవసరం ఉందో అంత అంత సరిపడయునదని తెలియజేశారు.ఎరువుల దుకాణం దారులు పాయింట్ ఆఫ్ మెసిన్ ద్వారానే అమ్మకాలు జరుపాలని ఎరువుల దుకాణు దారులకు సూచించారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-07-2025
6

# లింగంపేటలో బీజేపీ ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కార్యశాల

## స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి/లింగంపేట్

లింగంపేట మండలంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఆధ్వర్యంలో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల కార్యశాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ప్రభారి ఆకుల విజయ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాణాల లక్ష్మారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ లింగ రావు హాజరయ్యారు. పార్టీ కార్యకర్తలే గెలుపుకు కీలకం అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై నాయకులు దిశానిర్దేశం చేశారు. ఇది నాయకుల ఎన్నికల కన్నా, బీజేపీ పార్టీ కార్యకర్తల ఎన్నికలని, ప్రతి కార్యకర్త కష్టపడి పార్టీ విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.ప్రధాని మోడీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు అందించిన నిధుల గురించి ప్రజలకు తెలియజేయాలని నాయకులు సూచించారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, తెలంగాణ రాష్ట్రానికి కేటాయించిన బడ్జెట్‌ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు వివరించాలని వారు కోరారు. 13 ఎంపీటీసీ స్థానాలతో పాటు ఒక జెడ్పీటీసీ స్థానంలో బీజేపీ మాత్రమే విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో లింగంపేట మండల అధ్యక్షులు బొల్లారం క్రాంతికుమార్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల మండల కన్వీనర్ మహారాజుల మురళి, జిల్లా కార్యవర్గ సభ్యులు జక్సాలి దత్తు రాములు, జిల్లా కౌన్సిల్ మెంబర్ వడ్ల రామచందర్ చారి, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు పెద్ది సంగీత, బీజేవైఎం జిల్లా



కార్యదర్శి కుమ్మరి శ్రీకాంత్, మండల ప్రధాన కార్యదర్శి ఆకుల విష్ణువర్ధన్, బీజేవైఎం మండల అధ్యక్షులు రజనీకాంత్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు అంద్యాల ఉదేశ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు రాజారాం బాలయ్య, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్, మండల ఉపాధ్యక్షులు గొల్ల సాయిలు, దురిశెట్టి రవి, అనిల్ కుమార్, మాజీ అధ్యక్షులు మాసుల శ్రీనివాస్, వడ్ల ఎల్లేశం, సీనియర్ నాయకులు కత్తూరి కిషన్, నారాయణ సాలె నారాయణ, మోతే మల్లయ్య, రాయిని శ్రీకాంత్, బూత్ కమిటీ అధ్యక్షులు బొల్లు గణేష్, మల్లన్న, రాజారెడ్డి, సున్నం రాజు, రవి, దాసరి సాయిలు, రాకేష్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ‘మెనూ పక్కాగా అమలు కావాల్సిందే”

## కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి.. ప్రభుత్వ పాఠశాలల తనిఖీ

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / మోర్తాడ్



అన్ని ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో కామన్ డైట్ మెనూ పక్కాగా అమలు చేయాలని కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన విధంగా డైట్ ప్లాన్ ను అనుసరిస్తూ విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికాహారం అందించాలని సూచించారు. మోర్తాడ్ మండలం తిమ్మాపూర్ లో ఒకే ప్రాంగణంలో కొనసాగుతున్న ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రైమరీ స్కూళ్లను కలెక్టర్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. డైట్ మెనూ ప్రకారం ఆహార పదార్థాలు లేకపోవడాన్ని గమనించిన కలెక్టర్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఈ విషయమై ప్రశ్నించారు. ప్రతీ రోజు డైట్ ప్లాన్ ప్రకారం పిల్లలకు భోజనం అందించేలా చూడాలని, పూర్తి స్థాయిలో మెనూ అమలయ్యేలా చర్యలు తీసుకోవాలని హెచ్.ఎంలు సమ్మిరెడ్డి, నిజాముద్దీన్ లను ఆదేశించారు. అసంపూర్తిగా ఉన్న అదనపు తరగతి గదులను పరిశీలించి, పెండింగ్ లో ఉన్న తుది దశ నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయించాలని ఇంజనీరింగ్ విభాగం అధికారులకు సూచించారు. పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు అందుబాటులో ఉండాలని, నాణ్యమైన విద్యా బోధన జరగాలన్నారు. కలెక్టర్ వెంట ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి శివరామకృష్ణ, స్థానిక అధికారులు ఉన్నారు.

# టిఎన్జీవో ఆధ్వర్యంలో ఘనంగా ఆషాడం బోనాలు

## క్వారీ మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లింపు

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

జిల్లా కేంద్రంలోని ఎంసిసి క్వారీ మైసమ్మ తల్లికి టీఎన్జీవో, టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం ఆషాడమాస బోనాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా క్వారీ మైసమ్మ తల్లికి టీఎన్జీవో, టిఎన్జీవో హౌసింగ్ సొసైటీ ఆధ్వర్యంలో బోనాలను అత్యంత భక్తిశ్రద్ధలతో సమర్పించి, మైసమ్మ తల్లికి మొక్కులు చెల్లించారు. అనంతరం టిఎన్జీవో జిల్లా అధ్యక్షుడు, హౌసింగ్ సొసైటీ అధ్యక్షుడు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, మైసమ్మ అమ్మవారి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలపై ఉండాలని అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ సొసైటీ కార్యదర్శి హబీబ్ హుస్సేన్, ఉపాధ్యక్షులు మొండయ్య,టీఎన్జీవో అసోసియేట్ అధ్యక్షులు బాపన్న, హౌసింగ్ సొసైటీ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారి దీవెనలు అందుకున్నారు.



# వర్షానికి కూలిన ఇల్లు

టైమ్స్ ఆఫ్ వార్త - బిక్కనూర్

ఖిక్కనూరు మండలంలోని గిద్దె హరిజనవాడ లో నివాసముంటున్న కుశల కంటి బుచ్చయ్య కు చెందిన పెంకుటిల్లు నిన్న అర్ధరాత్రి కురిసిన భారీ వర్షానికి దెబ్బతిని, తెల్లవారు జామున ఒక్కసారిగా కూలిపోయింది. అదృష్టవశాత్తు ప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని ఇంటి యజమాని తెలిపారు. ఘటనతో తాము నిరాశరమయ్యామని, వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.



# సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఆషాడం బోనాలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో బుధవారం ఏరియాలోని ఇల్లందు క్లబ్ లో అమ్మవారికి ఆషాడ మాసం బోనాల సమర్పణతో పాటు శాకంబరి ఉత్సవాలు, గోరింటాకు వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సేవా సమితి ఏరియా అధ్యక్షురాలు, లేడీస్ క్లబ్ అధ్యక్షురాలు జి స్వరూప రాణి దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అమ్మవారికి బోనాలు సమర్పించి, అనంతరం గోరింటాకు వేడుకలు నిర్వహించారు. అనంతరం జి స్వరూప రాణి మాట్లాడుతూ అమ్మవారి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండి, అందరిని చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు. ప్రతి ఏడాది ఆషాడ మాసంలో వర్షాలు పడటం వల్ల వాతావరణం చల్లబడి, శరీరంలో వేడి అలాగే ఉంటుందని, బయటి వాతావరణానికి సమానంగా మన శరీరం మారేందుకు గోరింటాకులో వేడిని తగ్గించే గుణం ఉందని వివరించారు. గోరింటాకు రోగ నిరోధక శక్తిని పెంచి, రక్త ప్రసరణ సక్రమంగా జరిగేలా చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో లేడీస్ క్లబ్ కార్యదర్శి మనీ, కోశాధికారి కవిత, జాయింట్ కోశాధికారి సుజాత, సభ్యులు సుల్తానా, శ్రీలత, రాధిక లు పాల్గొన్నారు.

# బాన్సువాడ ఆర్టీసీ డిపోలో మహాలక్ష్మి పథకం సంబరాలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



బాన్సువాడ బస్ స్టాండ్ లో బాన్సువాడ డిపో మేనేజర్ సరిత దేవి ఆధ్వర్యంలో బుధవారం నాడు మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి రూ 6680 కోట్ల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్న సందర్భంగా ఏర్పాటు చేసిన మహాలక్ష్మి సంబరాలకు ముఖ్య అతిథిగా హాజరైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసనసభ్యులు పోచారం శ్రీనివాసరెడ్డి , రాష్ట్ర ఆగ్రోస్ ఛైర్మెన్ కాసుల బాలరాజు,బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి. ఈ కార్యక్రమంలో బాన్సువాడ పట్టణ ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, మహిళలు, తదితరులు, పాల్గొన్నారు.

# “ఎన్ఆర్ఎస్‌టి నూతన కార్యవర్గం ఇదే”

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్ 2025-27 రెండు సంవత్సరాల పదవీ కాలానికి గాను నూతన కార్యవర్గం ఏర్పాటయింది. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన సమావేశంలో నూతన కార్యవర్గాన్ని వెల్లడించారు. నిజామాబాద్ రోటరీ సర్వీస్ ట్రస్ట్‌కు రెండు సంవత్సరాలపాటు ఛైర్మన్ గా ఆకుల అశోక్,వైస్ ఛైర్మన్ గా కమల్ ఈనాని, కార్యదర్శిగా గట్టు జ్ఞాన ప్రకాష్, కోశాధికారిగా బాస ప్రకాష్, సభ్యులు ధీరాజ్ రెడ్డి, బాబురావు, హీతేన్ బిమాని ఉన్నారు.




# ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు



టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం

నాగారం మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ యాకుబ్ వలి మాట్లాడుతూనిరంతరం ప్రజాసేవకై పరితపించే ప్రజానాయకుడు పార్లమెంట్లో ధైర్యంగా గళమేత్తే గొంతు మరియు యువతకు ఆదర్శంగా నిలస్తూన్నా నాయకుడు ఎంపీ చామాల కిరణ్ కుమార్ రెడ్డి అని అన్నారు. ఇంకా మరెన్నో ప్రజలకు సేవలు అందిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి వీరమల్లు, పానుగంటి నరసింహారెడ్డి, ఎర్ర యాదగిరి, కడారి సోమయ్య, భయ్యం వెంకన్న, టిపిసిసి సోషల్ మీడియా కోఆర్డినేటర్ కొలిపాక సాయికుమార్, గ్రామ శాఖ అధ్యక్షులు మంగదుడ్ల దశరథ, రామ్ రెడ్డి, మండల నాయకులు చిప్పలపల్లి ఉపేందర్, షేక్ అక్బర్ పాషా, దున్నపోతుల చంద్రశేఖర్, మల్లెపాక యాకయ్య, చిప్పలపల్లి శేఖర్, షేక్ బడేసాబ్, షేక్ యాకుబ్ ,మండల యువజన నాయకులు, నాతి శ్రీనివాస్, కన్నెబోయిన లింగమల్లు, వంగూరి నరేష్, బొట్టు సురేష్, మధు, గణేష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్ జిల్లాకు భారీ వర్షాల హెచ్చరిక

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి




ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం, నిజామాబాద్ జిల్లాలో జూలై 23 నుండి 26వ తేదీ వరకు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అధికారులు హెచ్చరించారు.ఈ మూడు రోజులలో ఉరుములు,మెరుపులు,పిడుగులతో కూడిన అతి భారీ వర్షాలు సంభవించే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.ఈ నేపథ్యంలో, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్ల నుంచి బయటకు రావద్దని అధికారులు సూచించారు. ముఖ్యంగా, చెరువులు,కట్టల వద్దకు వెళ్లవద్దని కోరారు. చేపలు పట్టేవారు, ఇతర పనుల నిమిత్తం చెరువు కట్టల వద్దకు వెళ్లేవారు మరింత జాగ్రత్తగా ఉండాలని ఎడపల్లి తహసీల్దార్ దత్తాత్రి కోరారు. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.ఈ పరిస్థితిని సమీక్షించడానికి, తహసీల్దార్ ఎడపల్లి మండల అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఇరిగేషన్ ఏఈ, ఎస్సై రమ తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి ప్రభుత్వ హాస్పిటల్లో అందుబాటులో ఎక్స్రే

## తుంగతుర్తి మండల ప్రజలు ఎక్స్రేను సద్వినియోగం చేసుకోగలరు

## డాక్టర్ నిర్మల్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)



తుంగతుర్తి ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో గత కొన్ని నెలల నుండి. హాస్పిటల్ లోనే ఎక్స్రే ఉద్యోగి రిటైర్మెంట్ కాగా రెండు నెలల గడువు గడిచినప్పటికీ నూతన ఉద్యోగి ఎక్స్రే తీయడానికి రాకపోవడంతో పత్రికలలో వచ్చిన వార్తకు స్పందనగా రెండు రోజుల క్రితం సూర్యాపేట నుండి ఇన్చార్జి ఎక్స్రే అధికారిని నియమించడం జరిగిందన్నారు.అతని పేరు వెలుగు కరుణాకర్ పట్టణంలోని ఆరోగ్య కేంద్రంలో ప్రతిరోజు ఎక్స్రేలు తీయబడటం జరుగుతుందని డాక్టర్ నిర్మల్ కుమార్ తెలిపారు. ప్రతిరోజు హాస్పిటల్ లో ఓపి కూడా 150 నుండి 200 వచ్చిందని హాస్పిటల్ లో మందులు కూడా అందుబాటులో ఉన్నాయని వారు తెలిపారు.

# సంపూర్ణ ఆరోగ్యానికి యోగా చక్కటి మార్గం

## ఏరియా జిఎం జి దేవేందర్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



సంపూర్ణ ఆరోగ్యానికి యోగా చక్కటి మార్గమని ఏరియా జిఎం జి దేవేందర్ తెలిపారు. గత నెల రోజులుగా జిఎం కార్యాలయంలోని అధికారులకు, ఉద్యోగులకు నిర్వహిస్తున్న యోగా శిక్షణ తరగతులు బుధవారం ముగియగా, ముగింపు కార్యక్రమానికి ఏరియా జిఎం జి దేవేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా యోగా గురువు ముల్కల్ల శంకర్ ను ఏరియా జిఎం, జిఎం కార్యాలయ అధికారులు, సిబ్బంది ఘనంగా సన్మానించారు. అనంతరం ఏరియా జిఎం జి దేవేందర్ మాట్లాడుతూ, యోగాతో ఆరోగ్యంగా ఉండడమే కాకుండా చేసేవృత్తుల్లో నైపుణ్యత పెరుగుతుందన్నారు. క్రమశిక్షణ గల జీవితానికి యోగ ఎంతో అవసరమని తెలిపారు. చక్కటి ఆహార నియమాలతో ప్రతిరోజు యోగా సాధన చేస్తే మనిషి ఆయుర్దాయం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఎస్ఓటు జిఎం విజయ్ ప్రసాద్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, డీజీఎం ఎఫ్ అండ్ ఏ ఆర్వీఎస్ఆర్కె ప్రసాద్, సీనియర్ పిఓ శంకర్, ఏఐటియుసి జిఎం కార్యాలయ పిట్ కార్యదర్శి సివి రమణ, పర్సనల్ విభాగం కార్యాలయ సూపరింటెండెంట్ రాజలింగు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
గురువారం,
24-07-2025


# మహిళల అభ్యున్నతికి ప్రభుత్వం ఎనలేని కృషి

## ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:**

మహిళల అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఎనలేని కృషిని కొనసాగిస్తోందని కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ప్రభుత్వం కల్పించిన ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణ సదుపాయాన్ని 200 కోట్ల మంది వినియోగించుకున్న సందర్భంగా బుధవారం మెదక్ ఆర్టీసీ. ప్రాంగణంలో ఆర్టీసీ సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన కలెక్టర్ రాహుల్ రాజ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం 09 డిసెంబర్ 2023 నుండి మహాలక్ష్మి పథకాన్ని అమలులోకి తెస్తూ, మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణ వసతిని కల్పించిందని గుర్తు చేశారు. ఈ పథకం ద్వారా రాష్ట్రంలో గడిచిన సుమారు 20 నెలల కాలంలోనే 200 కోట్ల సార్లు మహిళలు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సదుపాయాన్ని వినియోగించుకున్నారని వివరించారు. తద్వారా ప్రయాణ ఛార్జీల రూపంలో రూ. 6680 కోట్లు మహిళలకు ఆదా అయ్యాయని అన్నారు. ఈ మొత్తాన్ని ఆర్టీసీ సంస్థకు ప్రభుత్వం చెల్లిస్తోందని తెలిపారు. మెదక్ జిల్లాలో 2.72 కోట్ల మంది మహిళలు ఉచిత ప్రయాణం చేయడం వల్ల రూ. 81.04 కోట్లు ఆదా చేసుకున్నారని తెలిపారు. ఉచిత ప్రయాణ వసతి వల్ల మహిళలు తమ అవసరాల నిమిత్తం విరివిగా ప్రయాణ సదుపాయాన్ని వినియోగిస్తున్నారని అన్నారు. పురుషులతో సమానంగా మహిళలు ప్రయాణ వసతి పొందుతున్నారని, భవిష్యత్తులో పురుషులను అధిగమించే అవకాశాలు ఉన్నాయని అభిప్రాయపడ్డారు. ఆర్టీసీ బస్సులలో ప్రయాణించే మహిళల సంఖ్య గణనీయంగా పెరగడంతో మన జిల్లా పరిధిలో కొత్తగా 08 బస్సులను కొనుగోలు చేశారని కలెక్టర్ తెలిపారు. ఉచిత ప్రయాణ సదుపాయాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ఆర్టీసీ సంస్థ ద్వారాఅన్ని రోజులు ప్రజలకు విశేష సేవలు అందిస్తూ మహాలక్ష్మి పథకాన్ని విజయవంతంగా అమలు చేస్తున్న ఆర్టీసీ కార్మికులకు, సిబంధికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ ద్వారా ఆయా పాఠశాలల విద్యార్థినులకు నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన బాలికలకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు. పలువురు మహిళా ప్రయాణికులను, ఆర్టీసీ సిబ్బందిని సన్మానించారు. కార్యక్రమంలో ఆర్టీసీ డి. యం సురేఖ, ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్స్ వీరబాబు , సుగుణాకర్ విద్యార్థినీ విద్యార్థులు, ప్రయాణికులు పాల్గొన్నారు.

# కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

- మెదక్ జిల్లా కేంద్రంలో ఆర్డీవో రమాదేవి ఆకస్మిక తనిఖీలు
- గ్రోమోర్ ఫర్టిలైజర్ షాప్ ను సందర్శించిన ఆర్డీవో
- యూరియా నిల్వల గురించి డిస్ప్లే ఉండాలి
- సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయ
- రైతు ఫోన్ నెంబర్ తో సహా అమ్మకాల వివరాలు ఉండాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:**

మెదక్ జిల్లా లో సరిపడా యూరియా నిల్వలు ఉన్నాయని అనవసరంగా కొరత సృష్టిస్తే వారిపై కఠిన చర్యలు ఉంటాయని మెదక్ ఆర్డిఓ రమాదేవి తెలిపారు బుధవారం మెదక్ జిల్లా కేంద్రంలో ఫర్టిలైజర్ షాపును ఆకస్మికంగా ఆర్డీవో రమాదేవి సందర్శించారు షాప్ ముందు పెట్టిన యూరియా నిల్వల బోర్డు ను ఆర్డీవో రమాదేవి ముందుగా పరిశీలించి... ఆ తర్వాత... ఇప్పటివరకు ఎంత మంది రైతులకు యూరియా అమ్మారు? ఏ విధంగా అమ్మకాల ప్రక్రియ జరుగుతుంది, వివరాలను ఏ విధంగా నమోదు చేస్తున్నారు అని షాప్ యాజమాన్యం ని అడిగి తెలుసుకున్నారు అనంతరం గోదాం లో ఉన్న స్థాక్ ని ఆర్డిఓ పరిశీలించారు ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ... జిల్లా లో ఎలాంటి యూరియా కొరత లేదని.... అనవసరం గా కొరత సృష్టి స్తే ఉపేక్షించేది లేదన్నారు పక్కాగా అమ్మకాలు జరగాలని.. ఏ రైతుకు ఎంత అమ్ముతున్నారో... వారి ఫోన్ నెంబర్ తో సహా అన్ని వివరాలను నమోదు చేయాలనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఎస్పీ ప్రసన్నకుమార్, ఇతర పోలీసు అధికారులు, అగ్రికల్చర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యారంగాన్నిస్మరిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు

## బయ్యారంలో విద్యాసంస్థల బంద్




**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త**

తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ విద్యా రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని, ప్రభుత్వ విద్య రంగాన్ని బలోపేతం చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నాయని పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి బానోత్ దేవేందర్, పిడిఎస్యు జిల్లా సహాయ కార్యదర్శి మునగాల మహేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మాగం లోకేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి రాకేష్ లు విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా ఈరోజు ప్రభుత్వ రంగ విద్యాసంస్థల్లో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ విద్యాసంస్థల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ బంద్ కార్యక్రమం మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల్లో విజయవంతంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ... ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేస్తూ, ప్రైవేటు, కార్పొరేటు విద్యాసంస్థలను రాష్ట్ర ప్రభుత్వం పెంచి పోషిస్తుందని, అందులో భాగంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలో పేద విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల దోపిడీ చేస్తున్నాయని వారు అన్నారు. ఫీజుల నియంత్రణ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఇప్పటికైనా ప్రైవేట్, విద్యాసంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకు రావాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్, MEO, DEO పోస్టులు భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, సుమారు నాలుగు సంవత్సరాల కాలం నుండి పేద విద్యార్థులకు చెల్లించాల్సిన స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయకుండా తాత్సరం చేయడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌళిక సదుపాయాలు కల్పించి, నిధులు ఇవ్వాలని, పెండింగ్ మెస్, కాస్మోటిక్ ఛార్జిలను విడుదల చేయాలని,అద్దె భవనాలలో నడుస్తున్న వసతి గృహలకు స్వంత భవనాలు నిర్మించాలని వారు డిమాండ్ చేశారు.

## గురుకులాలలో అశాస్త్రీయంగా తీసుకు వచ్చిన సమయపాలనను మార్చాలి

సుదూర ప్రాంతాల నుండి వస్తున్న పేద విద్యార్థి, విద్యార్థినీలకు ఉచిత ఆర్టీసీ బస్సు పాస్ లు ఇవ్వాలని వారు అన్నారు. అదేవిధంగా తక్షణమే రాష్ట్రవ్యాప్తంగా ఖాళీలుగా ఉన్న టీచర్ పోస్టులు, లెక్చరర్ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన నియమించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనియెడల నాటి ప్రభుత్వానికి పట్టిన గతి ఇప్పుడున్న ప్రభుత్వానికి కూడా పడుతుందని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు నవీన్, విద్యాసాగర్, సంతోష్, వినోద్, క్రాంతి, ప్రేమ్, మనోజ్, పృధ్వి, చింటూ, భవాని, స్రవంతి, శ్రీదేవి, సందీప్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

రాష్ట్రంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మాక్లూర్ మండల డిప్యూటీ తహశీల్దార్ కు వినతిపత్రం అందజేసినట్లు యూఎస్ పి సి ప్రతినిధులు టిఎస్ యూటీఎఫ్ జిల్లా కోశాధికారి ఎన్. రాజారామ్, జిల్లా టిఎస్ యూటీఎఫ్ కార్యదర్శి మల్క జనార్ధన్, టిఎస్ యూటీఎఫ్ మండల మండల ప్రధాన కార్యదర్శి కపిల్ దేవ్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరికీ అందుబాటులో ఉన్న ప్రభుత్వ, జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనపట్ల తీవ్ర నిర్లక్ష్యం, అధికారులకు ప్రాతినిధ్యాలు సమర్పించినప్పటికీ స్పందించకపోవడం చాలా దారుణమని వ్యాఖ్యానించారు. ఉపాధ్యాయుల్లో అశాంతి, అసంతృప్తి తీవ్రమవుతున్నాయని ఈ నేపథ్యంలో పాఠశాలలు, ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు మరోసారి ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా దశలవారీ పోరాటం చేయడానికి నిర్ణయించడం జరిగిందని అన్నారు. ఈ క్రమంలో తొలి కార్యాచరణలో భాగంగా మండల తహశీల్దార్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వినతి పత్రం ఇచ్చామని తెలిపారు. సత్వరమే సమస్యలు పరిష్కరించాలని లేకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# బైక్ కొనివ్వలేదని ఉరివేసుకొని ఆత్మహత్య



**టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్**

బైక్ కొనివ్వలేదన్న కారణంతో ఓ యువకుడు ఉరివేసుకొని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మాక్లూర్ మండలంలో కలకలం రేపింది. గంగరమంద గ్రామానికి చెందిన దాత్రిక అభినయ్ (వయస్సు 20) అనే యువ కుడు కుటుంబ పరిస్థితుల మధ్య ఒత్తిడితో జీవితంపై విరక్తి చెందాడు. మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం... అభినయ్ ఇంటర్ వరకు చదివి ఆ తర్వాత చదువు మానేశాడు. అప్పటి నుంచి గ్రామంలో కూలి పనులు చేస్తూ, క్రమంగా మద్యం బానిసగా మారిపోయాడు. చిన్నతనంలోనే తండ్రి మరణించగా, తల్లి మరో వ్యక్తిని వివాహం చేసుకొని వెళ్లిపోయింది. అప్పటి నుంచి అభినయ్ పెంపుడు తల్లి అయిన కాపుకారి చంద్ర వద్దే పెరిగాడు. ఇటీవల బైక్ కొనివ్వాలని అభినయ్ తన తల్లిని అడిగాడు. అయితే ఆర్థిక పరిస్థితులు సరిగాలేవని ఆమె నిరాకరించింది. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అభినయ్ జూలై 22వ తేదీ రాత్రి 9 గంటల సమయంలో గ్రామ శివారులోని హనుమాన్ ఆలయం సమీపంలోని చింతచెట్టుకు నైలాన్ తాడుతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటన గ్రామంలో విషాదాన్ని నెలకొల్పింది.

# క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలి

## ఎర్గట్లలో పీహెచ్సీ, గూడౌన్లను తనిఖీ చేసిన కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి



**టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ / ఎర్గట్ల**

ఏర్గట్ల మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది హాజరును పరిశీలించారు. పీ.హెచ్.సీ నిర్వహణ, ప్రజలకు అందిస్తున్న వైద్య సేవల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సగటున ఎంతమంది రోగులు సందర్శిస్తారు, సరిపడా ఔషధాలు అందుబాటులో ఉన్నాయా అని ఆరా తీశారు. ఇమ్యూనైజేషన్, రక్త పరీక్షలు, టీ.బీ ముక్త్ భారత్ తదితర కార్యక్రమాల అమలు తీరు, పీ హెచ్ సీ పరిధిలో వైద్య శిబిరాల నిర్వహణ వివరాలు పరిశీలించారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయిన వారికి స్వచ్ఛంద సంస్థలు, దాతల తోడ్పాటుతో పోషణ్ కిట్లు అందించేలా చొరవ చూపాలని అన్నారు. స్థానికంగా అందుబాటులో ఉంటూ, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని హితవు పలికారు. గర్భిణీ మహిళలకు క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తూ, అవసరమైన వారికి తగు చికిత్సలు చేయాలని సూచించారు. వర్షాకాలం అయినందున సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.

## సజావుగా ఎరువులు పంపిణీ అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలి

ఏర్గట్ల సొసైటీ ఎరువుల గిడ్డంగిని సందర్శించిన కలెక్టర్, ఎరువుల స్టాక్ ను పరిశీలించారు. ఇప్పటి వరకు ఈ వానాకాలం సీజన్ పంటలకు సంబంధించి రైతులకు పంపిణీ చేసిన ఎరువుల నిల్వల రికార్డులను తనిఖీ చేశారు. జిల్లాలో రైతుల అవసరాలకు సరిపడా యూరియా, ఇతర ఎరువులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉన్నాయని, సజావుగా ఎరువులు పంపిణీ అయ్యేలా ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. కలెక్టర్ వెంట మండల ప్రత్యేక అధికారి శివరామకృష్ణ, స్థానిక అధికారులు ఉన్నారు.

# భూసార పరీక్ష రైతన్నకు రక్ష

- భూసార పరీక్షలు నిర్వహణ పై విద్యార్థులకు అవగాహనా
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.




**టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:**

మెదక్ జిల్లా హవేలీ ఘనపూర్ మండలం కూచన్ పల్లి రైతు వేదికలో లారస్ ల్యాబ్ చారిటబుల్ ట్రస్ట్ మరియు ఇక్రిసాట్ సంయుక్తంగా కలిసి రైతులు వ్యవసాయ సంక్షేమం కోసం భూ పరీక్ష వాహనం ద్వారా రైతుల ముంగిట్లోకి భూసార పరీక్షలు నిర్వహించి ఫలితాలను నేల ఆరోగ్య కార్డు రూపంలో అందించడం మరియు పంటలకు సరైన మోతాదులో రసాయన ఎరువుల వినియోగం ద్వారా సమగ్ర పోషక యాజమాన్యం పాటించి పెట్టుబడి ఖర్చు తగ్గించడం తద్వారా అధిక దిగుబడులు సాధించుకుంటూ నేల సంరక్షణ దోహదం చేయడం పై అవగాహన కల్పించడం జరిగింది ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ముఖ్యఅతిథిగా హాజరై ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూసార పరీక్ష రైతన్నకు రక్ష అని అన్నారు. ఈ వాహనం ద్వారా రైతు పొలం నుండి సేకరించిన మట్టి నమూనాలను ఉచితంగా మట్టి పరీక్షలు నిర్వహించి రైతులకు నేల ఆరోగ్య కార్డును అందజేయడం జరుగుతుందన్నారు .భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా, మీ పొలానికి ఏ రకాల ఎరువులు అవసరమో తెలుసుకోవచ్చు మరియు తదనుగుణంగా ంటలను సాగు చేసుకోవచ్చు.హాని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు అనంతరం హవేలీఘన్పూర్ మండలం కుచాన్పల్లి జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ సందర్శించి విద్యార్థులకు ఇక్రిసాట్ వారి ద్వారా భూసార పరీక్షలు నిర్వహణ అనే అంశంపై క్షుణ్ణంగా విద్యార్థులకు కలెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు అందుతున్న మెనూ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు విద్యార్థుల సామర్థ్యాలను ప్రశ్నలు జవాబులతో పరీక్షించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవ కుమార్ గారు ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు పుష్పాజిత్ చౌదరి , విజయ రంగనాథ్ , ఏ డి ఏ విజయ నిర్మల, ఎం ఈ ఓ మదన్ మోహన్ ఎం ఏ ఓ బాల్ రెడ్డి మరియు ఇక్రిశాట్ శాస్త్రవేత్తలు ఏ ఈ ఓ లు రైతులు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.



TIMES OF VARTHA (24-07-2025)123_times of varha main (13-2).qxd 7/24/2025 6:27 AM Page 8



## రాష్ట్రంలోని నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు

### రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకం

### నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్.

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి:



రాష్ట్రంలోని ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి తెల్ల రేషన్ కార్డు అందించాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం నూతనంగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని, రేషన్ కార్డు పేద కుటుంబాలకు ఎంతో కీలకమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.బుధవారం పెద్ద శంకరంపేట రైతు వేదికలో రేషన్ కార్డుల పంపిణీ ప్రక్రియలో జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, మెదక్ ఆర్డీవో రమాదేవి, ఇతర అధికారులతో కలిసి నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వ పాలనలో ప్రజలకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇచ్చిన పాపాన పోలేదని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి నెరవేరుస్తూ అత్యంత నిరుపేదలకు రేషన్ కార్డులు మంజూరు ప్రక్రియ చేపట్టిందని ప్రభుత్వం చేసిన ఘనతగా పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని మెదక్ జిల్లాలో 9,960 కొత్త రేషన్ కార్డులు మంజూరి చేస్తున్నామని, సుమారుగా 34 వేల కుటుంబాలు రేషన్ కార్డులో పేర్లు నమోదు చేయడం జరిగిందని, 45 వేల కుటుంబాలకు మెదక్ జిల్లా వ్యాప్తంగా రేషన్ కార్డుల ద్వారా లబ్ధి చేకూరుస్తున్నామన్నారు. గతంలో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకుని రేషన్ కార్డు రాక ఇబ్బందులు పడ్డ వారిని కూడా గుర్తించి వారందరికీ అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామన్నారు. రేషన్ కార్డు ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని ఇకా ఎవరైనా మిగిలిపోయిన వారు ఉంటే వారికి కూడా అందిస్తామన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ పెద్ద శంకరంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సేవలు గురించి ఆరా తీశారు.సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఓపి రిజిస్టర్ పరిశీలించి వైద్యశాల సమర్ధ నిర్వహణకు తగు సూచనలు చేశారు. వ్యాధుల కాలాన్ని దృష్టిలో పెట్టుకుని అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వర్షా బాధిత కుటుంబాలను పరామర్శించిన మోహన్ నాయక్

### గుడిసెల పైన గ్రామస్తుల సహాయంతో టాపర్లను వేయించిన నాయక్.

టైమ్స్ ఆఫ్ వార్త - మెదక్ జిల్లా ప్రతినిధి :





మెదక్ నియోజకవర్గం హవేలీ ఘన్పూర్ మండలం కొచ్చేరువు తండాలో రాత్రి నుండి కురుస్తు న్న వర్షం కారణంగా పలు పూరి గుడిసెలు వర్షం నీటిని తట్టుకోలేక ఊరుస్తున్నా యి దానితో పూరిగుడిసెలో ఉన్నటువంటి వాళు రాత్రి నుండి నిద్రపోకుండా అవస్థ పడుతు న్నారు అనే విషయాన్ని తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నాయకుడు లీలా గ్రూప్ చైర్మన్ డాక్టర్ మోహన్ నాయక్ వారి తండాకు చేరుకొని ఆ కుటుంబాలను పరామర్శించి వారి గుడిసెల పైన గ్రామ స్తుల సహాయంతో టాపర్లను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ డిస్ట్రిక్ట్ యూత్ ప్రెసి డెంట్ పరశురామ్ గౌడ్, కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు రిజ్వాన్ హవేలీ ఘన్పూర్ మాజీ సర్పంచ్ శ్రీకాంత్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ దేవుల తండవాసులు గోపాల్ నాయక్ సుభాష్ రమేష్ రామ్ చందర్ రావు గ్రామస్తులు పలువురు పాల్గొన్నారు.

## పలహారం బడి ఊరేగింపులో పాల్గొన్న కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ క్రాంతి ముదిరాజ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి


బోనాల ఉత్సవాల సందర్భంగా ఫతేనగర్ డివిజన్ పరిధిలోని పలు కాలనీలలో అమ్మవారి పలహారం బండి ఊరేగింపులు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఫతేనగర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ క్రాంతి ముదిరాజ్ పాల్గొన్నారు. భక్తులు పెద్దఎత్తున హాజరై అమ్మవారికి బోనాలు సమర్పించారు. స్థానిక యువత, మహిళలు సంప్రదాయ బట్టలు ధరించి, డప్పు వాయిద్యాలతో ఊరేగింపులో చురుగ్గా పాల్గొన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన కమిటీ సభ్యులకు క్రాంతి ముదిరాజ్ అభినందనలు తెలిపారు..





# మిల్లర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

- తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా నడుచుకుంటాం
- సీఎంఆర్ టార్గెట్ అధిగమించి నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేస్తాం
- తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి పసుపునూరి నాగభూషణం





అభినందిస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఇతరులు



అభినందిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి జిల్లా ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలతో పాటు, ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేద మధ్య తరగతి ప్రజలకు అందజేసే నాణ్య మైన బియ్యాన్ని అంద చేసేందుకు తన వంతు కృషి చేస్తానని తెలంగాణ రాష్ట్ర మిల్లర్స్ అసోసియేషన్ సహాయ కార్యదర్శి పసుపునూరి నాగభూషణం తెలిపారు. భువనగిరి జిల్లా కేంద్రంలో 25 సంవత్సరాల అనుభవం కలిగిన పసుపు నూరి నాగభూష ణం రైస్ మిల్లర్స్ లకు అందిస్తున్న సేవలకు గాను రాష్ట్రం మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గంప నాగేందర్ అతన్ని రాష్ట్ర సహాయ కార్యదర్శి నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 3,368 మిల్లులలో 2353 రైస్ మిల్లులతో పాటు 1015 బాయిల్డ్ రైస్ మిల్లులు కొనసాగుతు న్నాయన్నారు. అందులో యాదాద్రి భువనగిరి జిల్లాలో 52 రైస్ మిల్లులు ఉన్నాయని వివరించారు. రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైస్ మిల్లులు నిర్వ హించబడుతున్నాయని, తమ మిల్లులలో ఉపాధి లేని వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దీర్ఘకాలికంగా నెలకొని ఉన్న రైస్ మిల్లర్స్ ల సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పోషకాహార బియ్యం తయారీకి తెలంగాణ ప్రభుత్వం ప్రోత్సహిస్తే తాము ఉత్పత్తికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. రైతుల నుండి సేకరించిన ధాన్యాన్ని (సిఎంఆర్) క్లస్టర్ మిల్డింగ్ రైస్ చేయించి ప్రభుత్వ ఆదేశాల మేరకు సరఫరా చేస్తామని ఆయన తెలిపారు. రాష్ట్రంలో కొనసాగుతున్న మిల్లుల యజమానులు ఎన్ని ఒత్తిళ్లకు గురైన ప్పటికీ సమాజ శ్రేయస్సు కోసం అన్ని వర్గాల ప్రజలకు కావలసిన బియ్యాన్ని అందజేస్తున్నది రైస్ మిల్లర్లే అని ఆయన వివరించారు. ప్రతి సీజన్లో అన్నదాత లు ఆరుగాలం కష్ట పడి పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల నుండి కొనుగోలు చేసే సమ యాన మాహిచ్చర్ శాతంలో ఎన్నో ఇబ్బందు లు గురవుతున్నప్పటికీ వారినుండి కొనుగోలు చేసి ప్రభుత్వ ఆదేశాలను అమలుపస్తున్నామని నాగ భూషణం తెలిపారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన మధ్య పేద కుటుంబాలకు ప్రభుత్వం అందించే ఫుడ్ సెక్యూరిటీ కార్డు లు ఉన్నవారికి సరఫరా చేసే సన్న బియ్యం ప్రభుత్వ ఆదేశాల మేరకు సరఫరా చేసేది తెలంగాణ రాష్ట్రంలోని మిల్లర్లలే అని ఆయన వివరిం చారు. రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం ప్రతి సీజన్లో తమ మిల్లర్లకు ఇస్తున్న టార్గెట్ల కను గుణంగా సిఎంఆర్ బియ్యాన్ని అందచేయ డమే గాక ప్రభుత్వానికి అన్ని విధాల సహకరి స్తున్నామని తెలిపారు. తాను రాష్ట్ర సహాయ కార్యదర్శిగా నియామకం కావడంతో తనపై ఎంతో బాధ్యత పెరిగిందని ఆయన తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో గత 25 సంవత్సరాలుగా రైస్ మిల్లర్స్ అసోసి యేషన్‌కు ప్రధా న కార్యదర్శిగా విధులు నిర్వహించానని ఆయన అన్నారు. తమ జిల్లాలోని ప్రతి మిల్లర్స్ లతో సంబంధాలు గతంలో కొనసా గించినట్లు ప్రస్తుతం కొనసాగిస్తూ వారికి ఎటువంటి సమస్యలు ఉత్పన్నమైనప్పటికీ తనవంతుగా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. అదేవిధంగా ఆర్య వైశ్య సం ఘానికి, వాసవి క్లబ్‌కు, రెడ్ క్రాస్ సొసైటీ తో పాటు వివిధ ప్రజా సంఘాలకు అపర సేవల ను అందించడం జరి గిందని తెలిపారు. పూర్వం తాము వినోద్ స్టేటస్ పేరా రైస్ మిల్ ప్రారంభించే సమయాన భువనగిరి డివిజన్ లో 12 రైసుమిల్లులు మాత్రమే ఉండేటివి అని, ప్రస్తుతం యాదాద్రి భువనగిరి జిల్లాలో 54 రైస్ మిల్లు లుగా విస్తరించాయని, అట్టి రైస్ మిల్లులలో నెలకొని ఉన్న సమస్యలు పరిష్కరించడమే గాక వాటిలో ఉపాధి అవ కాశాలు మెరుగుపరచడం జరిగిందని వివరించారు. అంతేగాక మిల్లర్లు ఎదుర్కొం టున్న అమాలీల సమస్యలను పరిష్కరించడం జరి గిందని తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని పౌరస రఫరాల శాఖ అధికారులతో సత్ సంబంధాలు కొనసాగిస్తూ వారి టార్గెట్ల అనుగుణంగా అమలు పరిచేందుకు కృషి చేస్తానని వివరించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సూచించిన నాణ్యత ప్రమాణాలు మేరకు బియ్యం సరఫరా చేస్తామని నాగభూషణం తెలిపారు. రైస్ మిల్లర్లు నిత్యం సవాళ్లను ఎదుర్కొంటున్న ప్పటికీ ప్రభుత్వం, సివిల్ సప్లై అధికారులు ఇస్తున్న టార్గెట్లకు అధిగమించి బియ్యం అందజేసేందుకు సిద్ధంగా ఉన్నామ న్నారు. ఆయన నియమాకం సందర్భంగా యాదాద్రి భువనగిరి జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు మార్త వెంకటేశం పుష్ప గుచ్చాలతో శాలువ కప్పి సన్మానించారు, అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రవికుమార్ తో పాటు, ఇతర నాయకులు ఆయనను కలిసి అభినందించారు. రైస్ మిల్లర్ల అభ్యున్నతి తో పాటు అన్న దాతలను ఆదుకోవడానికి పాటుపడాలని కోరారు

## నేటి సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది

### తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

నేటి సమాజంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ రామకృష్ణ రావు అన్నారు. ఆనాడు తాను విద్యాభ్యాసం చేస్తున్న రెసిడెన్షియల్ పాఠశాలల్లో కిటికీలు, డోర్లు కూడా సరిగ్గా ఉండేవికాదన్నారు. భారత దేశ ప్రధానిగా ఉన్న పి.వి.నరసింహ రావు విద్య పట్ల ఎంతో ఆసక్తి కనబరిచారని అన్నారు. బుధవారం ఫతేనగర్ డివిజన్ లోని శాస్త్రీ నగర్ మురికివాడలో ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్ అహ్మదాబాద్ చారిటబుల్ ట్రస్ట్ కు చెందిన పూర్వ విద్యార్థులు ఏర్పాటు చేసిన ఉ ద్భవ్ ప్రైవేటు పాఠశాల ప్రారంభోత్సవానికి తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసు జీదేందర్ తో కలిసి ముఖ్య అతిథులుగా విచ్చేసి ఉద్భవ్ పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉద్భవ్ పాఠశాల ఏర్పాటుకు పూర్వ విద్యార్థులు అలుమ్నిగా ఏర్పాటై చేస్తున్న కృషి ఎంతో అభినందనీయమని అన్నారు. తాను విద్యార్థులతో మాట్లాడినప్పుడు విద్యార్థులు ఇంగ్లీషులో చాలా బాగా మాట్లాడుతున్నారని అన్నారు. సమాజంలోని అట్టడుగు పెదవర్గాల అభున్నతికోసం సేవా కార్యక్రమాలు చేస్తున్న పరిశ్రమికవేత్తలు పే బ్యాక్ టు ద సొసైటీని తప్పక చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జితేందర్ మాట్లాడుతూ విద్యార్థి దశలో ఉన్న పిల్లలకు వాళ్ల సామర్థ్యాన్ని తెలియజేసే క్రమంలో నువ్వు తప్పకుండా సాధిస్తావు, నువ్వు సాధించగలవు, కమాన్ అంటూ పిల్లలను ఉత్సాహపరుస్తూ ముందుకు సాగితే ఐ.ఐ.ఎమ్.ఎ చారిటబుల్ ట్రస్టు లక్ష్యంగా పెట్టుకున్న మిషన్ 2025 తప్పకుండా సాధ్యపడుతుం దన్నారు. సమాజం బాగుపడాలంటే మనుషులు బాగా చదువుకోవాల్సిన అవసరం ఉందన్నారు, ముఖ్యంగా యువత విద్య వైపు మాత్రమే దృష్టి సారించాలని అన్నారు. సమాజంలో మహిళల పాత్ర ఎంతో కీలకంగా ఉంటుందని అన్నారు. పేదల కోసం మరిన్ని పాఠశాలలు ప్రారంభిం చాల్సి అవసరం ఉందన్నారు. కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ వస్తున్నారన్న సమాచారంతో ఫతేనగర్ ప్రాంతంలో బాలానగర్ డిసిపి నేతృత్వంలో భారీ భద్రత, బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఐ.ఐ.ఎమ్.ఎ చారిటబుల్ ట్రస్టు సభ్యులు మురళీధర్, శివ రంగ్టూ, పాఠశాల కరెస్పాండెంట్ హరీష్ కుమార్, బాలానగర్ డిసిసి సురేష్, బాలానగర్ ఎసిపి నరేష్ రెడ్డి, సనత్ నగర్ సిఐ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు...

## భవన నిర్మాణ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

### సంక్షేమ పథకాలను కార్మికులకు అందించడంలో ప్రభుత్వం విఫలం

### సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త,నాగారం

రాష్ట్రంలో నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని సిఐటియు భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యల్క సోమయ్య గౌడ్ అన్నారు. బుధవారం నాగారం మండలంలో అనంతల మల్లయ్య అధ్యక్షతన భవన నిర్మాణ కార్మిక సంఘం 3వ మహాసభ జరిగింది. మహాసభకు ముఖ్య అతిథిగా సోమయ్య గౌడ్ విచ్చేసి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు కావస్తున్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డులో పెండింగ్ క్లైములను పరిష్కరించడంలో, నిధులు పుష్కలంగా ఉన్న విడుదల చేయడంలో సంక్షేమ పథకాలను కార్మికులకు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందుతుందని, రాష్ట్ర ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు నిధులను కార్మికులకు చెందకుండా నూతన విధానాలను ప్రవేశపెట్టి కార్మికులను సంక్షేమ పథకాలకు దూరం చేస్తుందని మండిపడ్డారు. తక్షణమే బోర్డులో అన్ని కార్మిక సంఘాల ప్రతినిధులతో అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసి రాష్ట్రంలో పెండింగ్ క్లైములను పరిష్కరించాలని, చిన్న చిన్న సాకులతో కార్మికులకు చెందాల్సిన సంక్షేమ పథకాలను దూరం చేయొద్దని, వెల్ఫేర్ బోర్డులో ప్రస్తుతం ఇస్తున్న స్కీములకు నిధులను పెంచాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నిక చేశారు. నూతన అధ్యక్ష కార్యదర్శులుగా మల్లెపాక సోమయ్య వంగాల శేఖర్ ఉపాధ్యక్షులు ఎలక సైదులు పేరాల భాష ప్రధాన కార్యదర్శి వంగాలా శేఖర్ సహాయ కార్యదర్శి మామిడి కృష్ణయ్య బొజ్జ గోపాల్ కోశాధికారి సిహెచ్ లింగయ్య కమిటీ సభ్యులు దందోలు ధనుంజయ ఈదుల రవిశంకర్ మల్లెపాక దశరథ జాజుల సావిత్రి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో పవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కరిమల శేఖర్ సహాయ కార్యదర్శి లకవత్ బాలాజీ నాయక్ షేక్ అబ్బాస్ ఎలా పాపయ్య గౌడ చంద్రయ్య అనిల్ మల్లెపాక సుధాకర్ పందిరి సోమనర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈ పంచాయతీ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నాగారం



మండలంలో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని బుధవారం కంప్యూటర్ ఆపరేటర్లు ఎంపీడీవో కే.మారయ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెండింగ్ జీతాలను చెల్లిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో కం ప్యూటర్ ఆపరేటర్ల సంఘం నియోజక వర్గ అధ్యక్షుడు చింతల సురేష్, గుంటకండ్ల రాధిక పాల్గొన్నారు

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999

జనరల్ న్యూస్
GENERAL NEWS
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక
గురువారం,
24-07-2025


# కేంద్రం మెడలు వంచుతాం



(మొదటి పేజీ తరువాయి)..

ఇక ముందు అమలు చేస్తామని కేంద్ర హొం శాఖ మంత్రి అమిత్ షా ఒక ఇంటర్వ్యూలో చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, బీజేపీ నేతలు అందుకు ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేస్తారా అని సీఎం ప్రశ్నించారు. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్యా, రాజకీయ, కుల సర్వే ప్రక్రియను 2024, ఫిబ్రవరి 4న మొదలు పెట్టి 2025, ఫిబ్రవరి 4వ తేదీ నాటికి పూర్తి చేసి శాసనసభలోనూ ఆమోదించామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. అందుకే తెలంగాణలో ఫిబ్రవరి 4ను సామాజిక న్యాయ దినోత్సవంగా (సోషల్ జస్టిస్ డే) జరుపుతున్నామని తెలిపారు. ఈ సర్వేలో తెలంగాణలో 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని సీఎం పేర్కొన్నారు. సర్వే వివరాలను శాసనసభ ముందుంచామని దాని ప్రకారం 56.4 శాతం బీసీలు, 17.45 శాతం ఎస్సీలు, 10.08 శాతం ఎస్టీలు, 10.09 శాతం ఉన్నత వర్గాల వారు ఉన్నారని సీఎం చెప్పారు. తెలంగాణలో 3.09 శాతం మంది తాము ఏ కులానికి చెందని వారిమని ప్రకటించారని.. తెలంగాణలో ఇదో కొత్త పరిణామమన్నారు.సర్వే వివరాలను స్వతంత్ర నిపుణుల సలహా కమిటీకి ఇచ్చామని, వారు దానిపై చర్చించి నివేదికను రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించారని ముఖ్యమంత్రి తెలిపారు. ఆ నివేదికను మంత్రివర్గంలో చర్చించి శాసన సభలో ప్రవేశపెడతామని వెల్లడించారు. సర్వే చేసినప్పటికీ వ్యక్తిగత వివరాలు వెల్లడించకూడదని అది వ్యక్తిగత డేటా ప్రైవసీ యాక్ట్‌కు విరుద్ధమని సీఎం ఓ ప్రశ్నకు సమాధానవి ఎచ్చారు. కులగణన విషయంలో తెలంగాణ ప్రభుత్వం దేశానికే రోల్‌మోడల్‌గా నిలిచిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కులగణన చేపట్టమని సుప్రీంకోర్టుకు అఫిడవిట్ సమర్పించిన బీజేపీ ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం కులగణన చేపట్టాక తమను అనుసరిస్తూ కులగణనకు గెజిట్ విడుదల చేసిందన్నారు.. తెలంగాణ వేసిన రోడ్ మ్యాప్‌ను దేశవ్యాప్తంగా కులగణన సేకరణకు కేంద్ర ప్రభుత్వం వినియోగించుకోవాలని సీఎం సూచించారు. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు భారత్ జోడో యాత్ర చేపట్టిన రాహుల్ గాంధీ తాము అధికారంలోకి వస్తే కుల గణన చేపడతామని తెలంగాణలో ప్రకటించారని, ఆయన ప్రకటించినట్టుగానే తెలంగాణలో అధికారంలోకి రాగానే కుల గణన చేపట్టామని తెలిపారు. రాబోయే 2029 లోక్‌సభ ఎన్నికలు ఓబీసీ రిజర్వేషన్లకు లిట్మస్ టెస్ట్‌గా నిలుస్తాయని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. రైతు వ్యతిరేక బిల్లుల రద్దు విషయంలోనూ తొలుత మొండికేసిన బీజేపీ ప్రభుత్వాన్ని మెడలు వంచి రద్దు చేయించామని%ా% కులగణన విషయంలో తమ మార్గంలో నడిచేలా చేశామని సీఎం తెలిపారు. ఈడబ్ల్యూఎస్ కు 10 శాతం రిజర్వేషన్లు ఇవ్వడంతోనే 50 శాతం రిజర్వేషన్ల పరిమితి అంశం పక్కకు పోయిందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### ఉప రాష్ట్రపతి పదవి తెలంగాణకు ఇవ్వాలి

ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్కర్ రాజీనామాకు కారణాలేమిటో తనకు తెలియదని, కానీ ఆ రాజీనామా దురదృష్టకరమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప రాష్ట్రపతి పదవిని ఈదఫా తెలంగాణకు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఉప రాష్ట్రపతిగా ఉన్న తెలుగు వ్యక్తి వెంకయ్య నాయుడును రాష్ట్రపతి కాకుండానే ఇంటికి పంపించారని, సికింద్రాబాద్ నుంచి గెలిచి కేంద్రమంత్రిగా ఉన్న బీసీ నేత దత్తాత్రేయను గవర్నర్‌గా పంపి ఆ పదవిని కిషన్ రెడ్డికి ఇచ్చారని సీఎం అన్నారు. బీసీ నేతగా ఉన్న సంజయను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తొలగించి కిషన్ రెడ్డికి, ఆయన తర్వాత రాంచందర్‌రావుకు ఇచ్చారని, బీసీలకు బీజేపీ అన్యాయం చేసిందని సీఎం విమర్శించారు. దత్తాత్రేయకు గవర్నర్ పదవీ ఇచ్చే కాలం కూడా ముగిసిపోయిందన్నారు. అయితే బీసీలకు చేసిన ఈ అన్యాయాన్ని సరిచేసుకునేందుకు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇస్తే బాగుంటుందని సీఎం అభిప్రాయ పడ్డారు. అయితే ఉప రాష్ట్రపతి ఎన్నికలో అంతిమ నిర్ణయం కాంగ్రెస్ అధిష్టానానిదేనని, తనకు అవకాశం ఉంటే దత్తాత్రేయకు మద్దతు ఇచ్చే విషయంలో ప్రయత్నం చేస్తానని సీఎం ఓ ప్రశ్నకు సమాధానం చెప్పారు. స్థానిక సంస్థల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేసే విషయాన్ని తీవ్రంగానే పరిశీలిస్తున్నామని మరో ప్రశ్నకు సీఎం రేవంత్ రెడ్డి బదులిచ్చారు. సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు (బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ శాఖలు) షబ్బీర్ అలీ, హర్కార వేణుగోపాల రావు (ప్రొటోకాల్, ప్రజా సంబంధాలు), ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, రఘురామిరెడ్డి, పోరిక బలరాం నాయక్, కుందూరు రఘువీర్ రెడ్డి, గడ్డం వంశీ కృష్ణ, డాక్టర్ కడియం కావ్య, సురేశ్ షెట్కార్, అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

## విశ్వవిద్యాలయంలో పిచ్చి గడ్డిని తొలగించి పాముల బెడద ను తగ్గించాలి..

### దోమల మందును పిచికారీ చేయాలి

### రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు కి వినతి.. స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



జేఎన్ టి యూ సాంకేతిక విశ్వవిద్యాలయంలో ని స్టూడెంట్స్ ప్రొటెక్షన్ ఫోరమ్ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె వెంకటేశ్వరరావు కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. విశ్వవిద్యాలయంలో ఉన్న గడ్డిని తొలగించకపోవడం, డ్రైనేజీలను శుభ్రం చేయకపోవడం వంటి సమస్యల గురించి వినతిపత్రం అందించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థి నాయకులు రాహుల్ నాయక్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలోని అనేక ప్రాంతాల్లోని గడ్డి పేరుకుపోయి పాములు హాస్టల్ పరిసరాల్లోకి రావడం వలన విద్యార్థులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ కనీసం ఇప్పటివరకు విశ్వవిద్యాలయంలోని దోమల మందు కూడా కొట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ఉన్నత అధికారులు కనీసం స్పందించట్లేదు అని మండిపడ్డారు.విశ్వవిద్యాలయంలోని డ్రైనేజ్ సమస్యల పట్ల అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచలేదు. డ్రైనేజీలు పొంగి దాదాపు 200 మీటర్ మేర నీరు పారుతున్నాయి అని అన్నారు. ఇలాంటి సమస్యల వల్ల విద్యార్థులు సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడే అవకాశం ఉందని దీనికి తక్షణమే పరిష్కారం చూపాలని విశ్వవిద్యాలయం రిజిస్టర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది అని అన్నారు. ఈ సమస్యలకు పరిష్కారం లేనియెడల రానున్న రోజుల్లో విశ్వవిద్యాలయం బీఐసీఏస్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి నాయకులు సాయికుమార్ సృజన్,సాగర్,తనుజ్,జయరాం తదితరులు పాల్గొన్నారు...

## మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో దివ్యాంగురాలికి వీల్ చైర్ అందజేత

### మస్తాన్ రెడ్డిని అభినందించిన బండి రమేష్..



టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి నియోజకవర్గం అల్లాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, వివేకానంద నగర్ మస్తాన్ రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. కాలనీకి చెందిన దివ్యాంగురాలికి అండగా నిలిచారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ ఇంచార్జి చేతుల మీదుగా రోడ్డు నెంబర్ 10లో నివాసం ఉండే పి సన్యాసి రావు కూతురు కృష్ణవేణికి వీల్ చైర్ అందించారు. తన అభిమాన నాయకుడు బండి రమేష్ జన్మదినం సందర్భంగా ఆయన చేతుల మీదుగానే వీల్ చైర్ అందించినందుకు సంతోషంగా ఉందని మస్తాన్ రెడ్డి చెప్పారు. దివ్యాంగురాలికి వీల్ చైర్ సాయం చేసిన మస్తాన్ రెడ్డిని ఈ సందర్భంగా బండి రమేష్ అభినందించారు. సేవా కార్యక్రమాలతోనే ప్రజల్లో గుర్తింపు వస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొట్టిముక్కలవెంకటేశ్వరరావు, శివ చౌదరి, రమణ, జమీల్ భాయ్, సాజిద్, కాంగ్రెస్ డివిజన్ సీనియర్ నాయకుడు రవీందర్ ముదిరాజ్, ఆది నారాయణ, సతీష్ రెడ్డి, బొంత రవి, సత్య నారాయణ, పవన్ కుమార్, రమేష్ ఆచారీ, అనిల్ తో పాటు కాంగ్రెస్ కార్యకర్తలు, కాలనీ వాసులు ఈ వేడుకలో పాల్గొన్నారు.

## బాలనగర్ లో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కృష్ణా రావు..



### కార్యక్రమం లో పాల్గొన్న కార్పొరేటర్ రవీందర్ రెడ్డి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి

కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డితో కలిసి బాల నగర్ డివిజన్ దిల్ ఖుష్ నగర్ లో ప్రభుత్వ పాఠశాలను ప్రారంభించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కాలనీ వారి కోరిక మేరకు ఇక్కడున్న పిల్లలకి ఇబ్బంది కలక్కుండా ఈ ప్రాంతంలో స్కూలు ఏర్పాటు చేయడం జరిగిందని.. విద్యార్థులు కష్టపడి చదువుకుని తల్లిదండ్రులు ఆశయాలు నెరవేర్చాలని సూచించారు... తల్లితండ్రులు కూడా విద్యార్థులకు వారికున్న ఆసక్తిని గమనించి ఆయా పాఠ్యాంశాలలో నైపుణ్యం పెంచే విధంగా ప్రోత్సహించాలని చదువు, క్రీడలు ,సాంస్కృతిక అన్ని రంగాల్లో కూడా విద్యార్థులు ముందుండేలా ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఎంఈఓ హరీష్ చంద్ర.. ప్రధానోపాధ్యాయురాలు అరుణ జ్యోతి.. ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత ప్రయాణంతో రూ.6వేల కోట్ల ఆదా

(మొదటి పేజీ తరువాయి)..

కోసం, దేవాలయాల సందర్శన, నగరా ల్లో ఉద్యోగం వంటి పనుల కోసం ఆర్టీసీ సేవలను మహాలక్ష్మి పథకం ద్వారా ఉపయోగించుకుని, ఆర్థికంగా ప్రయోజనం పొందారని డిప్యూటీ సిఎం పేర్కొన్నారు. ఆర్టీసీ మునిగిపోయే పడవ అని, ఆ రోజు అన్నారని, ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తర్వాత ఆర్టీసీ లాభాల్లోకి వచ్చి నిలదొక్కుకుం టుందని డిప్యూటీ సిఎం వివరించారు. 200 కోట్ల ప్రయాణాలకు అయిన ఖర్చు రూ.6,680 కోట్ల ఆడబిడ్డల పక్షాన ఆర్టీసీకి రా ష్ట్ర ప్రభుత్వమే ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు. భవిష్యత్‌లోనూ ఆడబిడ్డల ఆర్టీసీ ఛార్జీలను రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందన్నారు. ఆర్టీసీలో రవా ణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో కొత్త విధానాలు తీసుకు వస్తుండటంతో ఆర్టీసీ ఆదాయం పెరిగిందని, ఇప్పటి వరకు ప్రభుత్వం ఏర్ప డిన తర్వాత ఆర్టీసీ 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసిందని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. గతంలో ఆర్టీసీ ఆక్యుపెన్సీ రేషియో 60 శాతం కాగా మహాలక్ష్మి పథకం ద్వారా ఆక్యుపెన్సీ రేషియా 97 శాతానికి పెరిగిందన్నారు. మహాలక్ష్మిపథకానికి ముందు ఆర్టీసీలో 45 లక్షల మంది ప్రయాణిస్తే, ఇప్పుడు ఆ సంఖ్య 65 లక్షలకు చేరిందని తెలిపారు. రాష్ట్ర రాజధానిని కాలుష్య రహిత నగరంగా తీర్చిదిద్దేందుకు డీజిల్ బస్సులను నగరం బయటకు దశల వారీగా తరలిస్తుండటంతో పాటు నగరంలో గల 11 శాతం బ్యాటరీ బస్సులను జత చేయడం జరిగిం దని, ఇప్పటికే 3వేల బ్యాటరీ బస్సులకు ఆర్డర్ ఇచ్చినట్లు డిప్యూటీ సిఎం వివరించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రణాళికతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణంతో పాటు వారికి వడ్డీ లేని రుణాల ద్వారా బస్సులను కొనుగోలు చేయించి, ఆ బస్సులను ఆర్టీసీకి లీజుకు ఇప్పించి మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. ఇటీవల బస్సుల అద్దె లకు సంబంధించి కోటి రూపాయల నగదును తన ద్వారా మంత్రి పొన్నం ప్రభాకర్ స్వయం సహాయక సంఘాల మహిళలకు అందించారని వివరిం చారు. ప్రతీ యేటా 20వేల కోట్ల వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు అందిస్తున్నట్లు డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. అందులో భాగంగా మొదటి సంవత్సరం లక్షానికి మించి 21, 650 వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలను అందించినట్లు తెలిపారు. ఈ నెల 12 నుంచి 20 వరకు రాష్ట్ర వ్యాప్తంగా మహిళా శక్తి సంబరాల్లో వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. త్వరలో నగరంలోని స్వయం సహాయక సం ఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ పండుగను హైదరాబాద్ జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్,

## స్థానిక సమరం ప్రీఫైనల్

(మొదటి పేజీ తరువాయి)..




మీసేవ కార్యాలయాల్లో ఇచ్చే రేషన్ కార్డులను జారీ చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెద్ద పెద్ద సభల్లో గప్పాలు కొట్టుకుంటున్నాడని కేటీఆర్ విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలుచేయని కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో విపరీతమైన కోపం, అసంతృప్తి ఉన్నాయని, ఆరిపోయే దీపానికి వెలుగు ఎక్కువ అన్నట్టు రేవంత్ ప్రవర్తిస్తున్నారని విమర్శించారు.

### స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి

వికారాబాద్, సిర్పూర్ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నేతలు, కార్యకర్తలు భారీ సంఖ్యంలో బీఆర్ఎస్ లో చేరిన అనంతరం వారిని ఉద్దేశించి కెటిఆర్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో బీఆర్ఎస్ గెలిచిన తరువాత కాంగ్రెస్ కార్యకర్తల్లాగా పనిచేస్తున్న అధికారులంతా సెట్ రైట్ అవుతారని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలు, జడ్పిసిలాగా గెలవండి మిమ్మల్ని ఏ అధికారి వేధించడని పేర్కొన్నారు. కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న అంతులేని వ్యతిరేకతను అందిపుచ్చుకోవాలని సూచించారు. అభ్యర్థితో సంబంధం లేకుండా కారు గుర్తుకు ఓటు వేసేలా ప్రజలను చైతన్యపరిస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో వికారాబాద్, సిర్పూర్ నియోజకవర్గంలోని అన్ని మండలాలు, జిల్లా పరిషత్ స్థానం బీఆర్ఎస్‌దే అవుతుందని అన్నారు. రాబోయే ఎన్నికలోట్ల అధికారంలోకి వచ్చాక గతంలో చేసిన తప్పును పునరావృత్తం చేయమని, అటు ప్రభుత్వాన్ని ఇటు పార్టీని సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యకర్తలు, నాయకులను కళ్ళల్లో పెట్టుకుని చూసుకుంటామని కెటిఆర్ వివరించారు. వికారాబాద్ ప్రజల దశాబ్దాల స్వప్నమైన జిల్లాను ఏర్పాటు చేసి సరిగా చెప్పుకోలేపోయామని అన్నారు. వికారాబాద్‌కు మెడికల్, నర్సింగ్ కాలేజ్ వస్తుందని కలలో కూడా ఎవరు అనుకోలేదని, కానీ కేసీఆర్ దాన్ని సాకారం చేశారని గుర్తు చేశారు. పెన్షన్లు రూ.2000 అవుతాయని, రైతు బంధు ఠంచన్ గా పడుతుందని, రుణమాఫీ అవుతుందని, రైతు బీమా చేస్తారని, బాలింతలకు కేసిఆర్ కిట్ ఇస్తామని ఎవరు అనుకోలేదు, కానీ అవన్నీ చేసి చూపించాము, అయితే వాటిని మాత్రం సరిగా ప్రజలకు చెప్పుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆడబిడ్డలకు రూ.300 కోట్ల వడ్డీ లేని రుణాలను ఇచ్చి ఏదో ఘనకార్యం చేసినట్టు కాంగ్రెస్ సంబరాలు చేసుకుంటుందని ఎద్దేవా చేశారు. కానీ కెసిఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఆడబిడ్డలకు రూ.3000 కోట్ల వడ్డీ లేని రుణాలను ఇచ్చారని, కానీ ఏనాడు దాన్ని గొప్ప పనిలాగా చెప్పుకోలేదని తెలిపారు.

### పింఛన్‌దారులు ఒక్కొక్కరికి రూ.40 వేలు రేవంత్‌రెడ్డి బాకీ పడ్డారు

ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసిందని కెటిఆర్ విమర్శించారు. పింఛన్ తీసుకునే పెద్దమనుషులు ఒక్కొక్కరికి రేవంత్ రెడ్డి రూ.40 వేల చొప్పున బాకీ ఉన్నారని అన్నారు. ఆడపిల్లలకు ఐదు లక్షల భరోసా కార్డు, స్కూటీలు, నెలకు రూ.2500 ఇవ్వాల్సింది ఇవ్వలేదని అన్నారు. ప్రస్తుతం తెలంగాణలోని ప్రతీ ఆడబిడ్డకు రేవంత్ రెడ్డి రూ.50 వేల బాకీ ఉన్నాడని అన్నారు. రాహుల్ గాంధీ ఫోటోతో గ్యారెంటీ కార్డులు ఇచ్చి ప్రజలకు కాంగ్రెస్ నాయకులు అరచేతిలో వైకుంఠం చూపించారని ధ్వజమెత్తారు. ముఖం బాగా లేక అద్దం పగలగొట్టుకున్నట్టు రేవంత్ రెడ్డి ప్రవర్తిస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు పాలన చేతగాక, సమర్థత లేక రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాన్ని పెంచడం చేతకాని దద్దమ్మ రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక కేసీఆర్ ను నిందిస్తున్నారని ఆరోపించారు.

## కార్మికుల కు అన్యాయం చేస్తే సహించేదిలేదు

### కార్మికుడు రంజన్ కుమార్ కి నష్టపరిహారం ఇప్పించిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి




కుత్బుల్లాపూర్ నియోజకవర్గం రంగారెడ్డి నగర్ గాంధీనగర్ ఇండస్ట్రీ ఏరియాలో "ప్రేరనీ ఇండస్ట్రీస్" లో రంజన్ కుమార్ అనే కార్మికుడు గత కొన్ని సంవత్సరాల నుంచి కంపెనీ లో పనిచేసేవారు, రోజులాగే కంపెనీ లో పనిచేస్తుండగా రంజన్ కుమార్ కు ఎడమ చేతి బొటనవేలు కట్ వడం జరిగింది... వెంటనే అక్కడున్న తోటి కార్మికులు అలాగే కంపెనీ యొక్క యజమాన్యం హాస్పిటల్ కి తీసుకెళ్లి ట్రీట్మెంట్ చేయించి , రంజన్ కుమార్ అనే కార్మికుడిని ఇంటికి పంపించారు... ఆ తర్వాత పలుమార్లు కంపెనీ యజమాన్యాన్ని తగిన న్యాయం చేయాలని ఎన్నిసార్లు అడిగినా రంజన్ కుమార్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ తనను ఏదో రకంగా కంపెనీ యజమాన్యం ఇబ్బంది పెడుతూ పంపించేవారు, అడిగి అడిగి విసుగు చెందిన కార్మికుడు రంజన్ కుమార్ కు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు.. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి హుటాహుటిన " ప్రేరణి ఇండస్ట్రీస్" కంపెనీ వద్దకు బయలుదేరి యజమాన్యంతో పలుమార్లు చర్చించి కార్మికుడికి రంజన్ కుమార్ కు నష్టపరిహారం (ఒక లక్ష నలభై వేల) రూపాయలు ఇప్పించడం జరిగింది... కార్మికుడు రంజన్ కుమార్ మాట్లాడుతూ నాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## వైద్య కళాశాలల్లో మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీ

రాష్ట్రంలోని మెడికల్ కాలేజీల అభివృద్ధి, బోధనా సిబ్బంది కొరతను అధిగమించేందుకు మరో 714 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం ఆమోదం తెలిపింది. ఈ మేరకు ఆర్థిక శాఖ సంబంధిత ఫైల్‌ను క్లియర్ చేసింది. వైద్య కళాశాలల్లో ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఇటీవల నేషనల్ మెడికల్ కమిషన్ ప్రశంసించిన సంగతి తెలిసిందే. ఒక్క సీటు కూడా కోత పెట్టకుండా, ఒక్క రూపాయి జరిమానా విధించకుండా అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు అనుమతులు కొనసాగిస్తున్నట్టు ప్రకటించింది. దీంతో ప్రభుత్వ వైద్య కళాశాలల్లో పండగ వాతావరణం నెలకొంది. కాగా మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలతో వేగం పెంచిన అధికారులు తాజాగా అసోసియేట్ ప్రొఫెసర్లకు, ప్రొఫెసర్లుగా పదోన్నతులు కల్పించింది. 33 స్పెషాలిటీ విభాగాల్లో 309 మందికి ప్రమోషన్లు కల్పిస్తూ వారికి పోస్టింగ్స్ ఇస్తూ జీవోలు కూడా విడుదల చేసిన సంగతి తెలిసిందే. వైద్య కళాశాలల్లో ప్రొఫెసర్ల కొరత తీరుస్తూ త్వరలో అసిస్టెంట్ ప్రొఫెసర్లకు, అసోసియేట్ ప్రొఫెసర్లుగా పదోన్నతులు ఇవ్వనున్నట్లు ప్రభుత్వం తెలిపింది.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999